www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, 03.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 201

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## ఈ నెల 9 వరకు ఎమ్మెల్సీ నామినేషన్లు స్వీకరణ

- నియోజకవర్గం పరిధిలో 4,61,806 ఓటర్లు
- మే 13 వరకు ఉపసంహరణ
- మే 27 న పోలింగ్, జూన్ 5 న రిజల్ట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

వరంగల్ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మంవరంగల్నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

- 400 సీట్లు ఇస్తే రిజర్వేషన్లు బంద్
- 100 రోజుల్లో 5 గ్యారెంటీలు అమలు చేశాం
- దేశంలోని 15 రాష్ట్రాలు ఆమోదిస్తే రిజర్వేషన్లు బంద్ చేయొచ్చు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపణలు



# రిజర్వేషన్లు ఇవ్వొద్దనే జనగణన చేయలేదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

2021 లో దేశ జనాభా లెక్కలను బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మోడీ అమిత్ షా లు జనగణన చేయకుండా అడ్డు కుంటున్నారని.. జనాభా లెక్కింపు జరిగితే పెరిగిన జనాభా కు అనుకూలంగా కులాలకు రిజర్వేషన్లు పెంచాలి కాబట్టి బీజేపీ ప్రభుత్వం చేయలేదన్నారు. 400 సీట్లు వస్తే పార్లమెంటు లో పూర్తి మెజారిటీ వుంటుంది కాబట్టి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అసిఫాబాద్ లో ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మీ ఓటు తో... సీటు గెలిచి మీ రిజర్వేషన్లు రద్దుచేయాలని బీజేపీ పార్టీ మోడీ చూస్తున్నారని ఆరోపించారు. కాబట్టి ప్రజలు ఆలోచించు కోవాలన్నారు. ఇవన్నీ నేను అడిగితే ఢిల్లీ పోలీసుల తో నరేంద్ర మోడీ నాకు నోటీసులు పంపించిండని.. ఢిల్లీలో నరేంద్ర మోడీ పెట్టే కేసులకు రేవంత్ రెడ్డి భయపడడని ప్రకటించారు. బీజేపీ కుట్ర రాజకీయాలను ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్నారు. ఆదిలాబాద్‌లో సీసీఐ మూతపడినా ఏనాడూ ప్రధాని మోడీ, కేసీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న పదేళ్లలో ఆదిలాబాద్‌కు మోడీ, కేసీఆర్ చేసిందేమీ లేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. తప్పించుకునే ప్రయత్నం తాము చేయలేదని.. బాధ్యతగా భావించి ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని అన్నారు. బలహీన వర్గాల కులగణను చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 8 రాష్ట్రాలను బీజేపీ బలవంతంగా లాక్కుందని ఆరోపించారు. రిజర్వేషన్లు పెరగాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. దేశంలో 15 రాష్ట్రాలు ఆమోదిస్తే రిజర్వేషన్లు రద్దు చేయొచ్చు అని చెప్పారు. ఆ కుట్రలో భాగంగానే 8 రాష్ట్రాలను లాక్కుందని అన్నారు. పేద ఆదివాసీ బిడ్డ ఆత్రం సుగుణ కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా అవకాశం ఇచ్చిందని.. మొదటి సారి ఆదిలాబాద్ ఎంపీ గా పోటీ చేసే అవకాశం మహిళ కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మంత్రి సీతక్క ఆదిలాబాద్ జిల్లా ప్రజల కోసం అహర్నిశలు కష్ట పడుతున్నారని.. గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమస్యలను కేసీఆర్ ఎన్నడు పట్టించుకోలేదని.. ఆదివాసీ పట్ల గోండ్ ల పట్ల కొమురం బీం పట్ల బీజేపీ చిన్నచూపు చూసిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ కు సమస్యల పట్ల అవగాహన ఉందని గెలిపిస్తే ఆదివాసీల కోసం నిరంతరం శ్రమిస్తారన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడకు వెళ్లినా కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని ప్రచారం చేస్తున్నారు. అసిఫాబాద్ సభలోనే అదే ప్రచారం చేస్తారు. బీజేపీ ఏమిచ్చిందంటే.. గాడిద గుడ్డుఇచ్చిందనిప్రజలతోనినాదాలుచేయించారు. సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



## లక్ష మెజారిటీతో నీలం మధు గెలుపు పక్కా..

- మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- సిద్దిపేటకు శనిలా కేసీఆర్ హరీష్ రావు..
- ప్రజల మధ్యలో ఉండే అభ్యర్థి ఎవరో?ఆలోచించండి
- పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేసి తీరుతా.. రాజీనామా రెడీ చేసుకో
- సిద్దిపేటలో రోడ్ షో.. . కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

## గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలి

- కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు
- పంట కొనుగోలు ఎందుకు చెయ్యడం లేదు
- మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్ళావ్
- చెప్పుతో రైతులను కొడుతా అన్నందుకా..?
- కష్టకాలంలో కేసీఆర్‌ను వదిలిపెట్టడం న్యాయమా..?
- ఎమ్మెల్యే హరీశ్‌రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

నర్సాపూర్ నియోజకవర్గం దౌల్తాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోలో సీఎం రేవంత్ రెడ్డిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలని హరీశ్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కేవలం పదవుల కోసం, పార్టీల కోసం జరుగుతున్న ఎన్నికలు కాదు.. తెలంగాణ భవిష్యత్‌కు జరుగుతున్న ఎన్నికలు ఇవి అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. కానీ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. 2 లక్షల రుణమాఫీ చెయ్యలేదు. రైతుబంధు ఊసే లేదు. కల్యాణ లక్ష్మి లేదు, తులం బంగారం లేదు. రూ. 4 వేల పెన్షన్లు లేవు. పంటకు బోనస్ లేనే లేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరాల్సి వచ్చింది..? రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసినందుకు కాంగ్రెస్ పార్టీలో చేరావా..? అని నిలదీశారు. చెప్పుతో రైతులను కొడుతా అన్నందుకు మదన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిండా..? కష్టకాలంలో కేసీఆర్‌ను వదిలిపెట్టడం న్యాయమా..? ఇద్దరం దోస్తులం అని చెబుతున్నాడు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేసీఆర్‌ను వదిలి వెళ్ళిండు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

కేసీఆర్ ప్రజల తరుపున కాంగ్రెస్ హామీల గురించి నిలదీస్తే.. కేసీఆర్ నీ చెడ్డి ఊడగొడుతా అంటున్నాడు రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి హోదాలో ఉండి అలా అంటారా..? పంట కొనుగోలు ఎందుకు చెయ్యడం లేదు. రైతుల జీవితాలతో ప్రభుత్వం ఎందుకు ఆడుకుంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారును గెలిపించాలని కోరుతున్నా. గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలి. బాండ్ పేపర్ బౌన్స్ అయ్యింది. వారికి శిక్ష పడాల్సిందే. రేవంత్ రెడ్డి బీజేపీతో చేతులు కలిపాడు. రేవంత్ రెడ్డికి అహంకారం వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కేసీఆర్ బస్సు యాత్ర రీ షెడ్యూల్

- ఈసీ నిషేదంతో మారిన రూట్ మ్యాప్
- 10న సిద్దిపేట సభతో ముగియనున్న యాత్ర

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన (శుక్రవారం) సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, మిగతా 2లో



## చేవెళ్లలో కమల వికాసం..!

- కీలకం కానున్న గ్రామీణ పట్టణ ఓటర్లు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీలనున్న మైనార్టీ ఓట్లు
- బలమైన సత్సంబంధాలతో గట్టెక్కనున్న కొండా
- రంజిత్ రెడ్డి అభివృద్ధి చేయలేదని ఓటర్లలో అసంతృప్తి
- పాత, కొత్త కాంగ్రెస్ నేతల్లో లోపించిన సమన్వయం



వివరాలు 2లో

## భానుకిరణ్‌కు హైకోర్టులో చుక్కెదురు

వివరాలు 3లో

## కేసీఆర్ పంథానే రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారు

వివరాలు 3లో

## మోదీ సర్కారుకు అంతిమ ఘడియలు

- బీజేపీకి 400+ సీట్లు పెద్ద జోక్
- 200 స్థానాలు గెలవడం కూడా కష్టమే
- దక్షిణాదిలో బీజేపీకి అధ్వానమైన ఫలితాలు
- ఇండియా కూటమికి అనుకూలంగా ఓటింగ్
- కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400కన్నా ఎక్కువ సీట్లు సాధించడం అనేది ఒక జోక్ అని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం అభ్యర్థి శశిథరూర్ ఎద్దేవా చేశారు. కనీసం బీజేపీ 300 స్థానాలు సాధించడం కూడా అసాధ్యమని ఆయన చెప్పారు. ఈసారి 200 సీట్లను బీజేపీ దక్కించుకోవడం కూడా పెద్ద సవాలేనని, కేంద్రంలోని మోదీ సర్కారుకు అంతిమ ఘడియలు సమీపించాయని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ సంపాదకులతో మాటామంతి కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళ, మిగతా 2లో



## రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని పాక్ ఆరాటం

- ఇందుకోసం పాక్ నేతలు ప్రత్యేక ప్రార్థనలు
- భారత్‌లో బలహీన సర్కారు ఉండాలని శత్రువులు కోరుకుంటున్నారు
- రాహుల్ కి అనుకూలంగా సోషల్ మీడియాలో పాక్ నేతలు పోస్టులు
- గుజరాత్ ఎన్నికల ప్రచారసభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ యువరాజును భారత ప్రధానిగా చేయాలని దాయాది దేశం పాకిస్థాన్ ఆరాటపడుతుందనీ ఆరోపించారు. ఇందుకోసం పాక్ నేతలు ప్రత్యేక ప్రార్థనలు కూడా చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పాక్‌కు అభిమాని అనే విషయం అందరికీ తెలుసని, ఆ రెండింటి మధ్యనున్న భాగస్వామ్యం ఇప్పుడు బయటపడిందని ప్రధాని ఆరోపించారు.

రాహుల్ గాంధీకి అనుకూలంగా ఇటీవల పలువురు పాక్ నేతలు పెట్టిన సోషల్ మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
2
శుక్రవారం,
03.05.2024
హైదరాబాద్




# లక్ష మెజారిటీతో నీలం మధు గెలుపు పక్కా..

మొదటిపేజీ తరువాయి

మెదక్ పార్లమెంట్ నుంచి బలహీనవర్గాల బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను పార్టీ అధిష్టానం బరిలోకి దించింది. పార్టీ కార్యకర్తల త్యాగాల వల్లనే మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేటలో నిర్వహించిన రోడ్ షో కు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.సిద్దిపేట బస్టాండ్ చౌరస్తా కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. లక్ష మెజారిటీతో అభ్యర్థి నీలం మధు గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. రైతుల భూములు గుంజుకొని మల్లన్న సాగర్ కట్టిన వారు కావాలా? లేక బడుగు బలహీన వర్గాల బిడ్డ కావాలా? అని ఆలోచన చేయాలన్నారు. రైతులపైన అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించిన చరిత్ర వెంకట్రామిరెడ్డిదని దుయ్యబట్టారు.భూములు గుంజుకొని ఈ ప్రాంతాన్ని కొల్లగొట్టింది వెంకట్రామిరెడ్డి కాదా..? ఆయనకు ఈ ప్రాంతంలో డిపాజిట్ రాకుండా చేయాలన్నారు.45 ఏళ్ల నుంచి సిద్దిపేట నియోజకవర్గంలో మామ,అల్లుడు శని లా పట్టి పీడిస్తున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రజలను పట్టి పీడిస్తున్న బ్రహ్మ రాక్షసుల నుంచి విముక్తి చేయడానికే ఈ గడ్డమీదకు వచ్చానని ఘాటుగా విమర్శించారు.1980లో ఇందిరాగాంధీ ని గెలిపించి ప్రధానిని చేసిన చరిత్ర మెదక్ ది అని,ఇందిరమ్మ మెదక్ కు అనేక పరిశ్రమలు తీసుకువచ్చిందని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ నుంచి బలహీన వర్గాల బిడ్డకు కాంగ్రెస్ అవకాశం చిందని సీఎం తెలిపారు. సిద్దిపేట గడ్డ పైన మూడు రంగుల జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసలుగా బతకాల్సి వస్తుందన్నారు.దొరల గడిలను బద్దలు కొట్టాలంటే నీలం మధు ముదిరాజ్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్ షో, మీటింగ్ కు చేసిన అశేష జన వాహిని చూస్తే నీలం మధు గెలుపు ఖాయమన్న నమ్మకం తనకు కలిగిందన్నారు.

### ఆగస్టు 15 నాడు సిద్దిపేట ప్రజలకు విముక్తి..

హరీష్‌రావు రాసి పెట్టుకో కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15 లోగా రుణ మాఫీ చేసే బాధ్యత తనదేనని సీఎం స్పష్టం చేశారు.ఆగస్టు 15 నాడు సిద్దిపేట ప్రజలకు శనీశ్వర రావుకు విముక్తి కల్గబోతోందన్నారు. సిద్దిపేటకు మళ్లీ వస్తా..కొత్త ఎమ్మెల్యే ను గెలిపిస్తా..లక్ష మందితో సిద్దిపేటలో ఇదే చౌరస్తాలో సభ పెడతా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కొండా సురేఖ,ఎఐసిసి జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్, నిర్మలా జగ్గారెడ్డి ,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్,సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట నరసింహారెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ టిసిసి అధ్యక్షులు ఆంజనేయులు,చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,ఆవుల రాజిరెడ్డి,మదన్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి,కాటా శ్రీనివాస్ గౌడ్ తదతరులు పాల్గోన్నారు.పాల్గొన్న ఎంపీ అభ్యర్థి నీలం మధు, మంత్రివర్యులు కొండా సురేఖ,టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం,ఏఐసిసి జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్,కొనకల్ల సురేష్,నిర్మల జగ్గారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మదన్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకొండ నరసింహారెడ్డి,ఇంచార్జి పూజల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సర్కారుకు అంతిమ ఘడియలు

మొదటిపేజీ తరువాయి



తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదన్నారు. 2019 ఎన్నికల కంటే ఈసారి దక్షిణాదిలో బీజేపీకి అధ్వానమైన ఫలితాలు వస్తాయని థరూర్ చెప్పారు. ఏప్రిల్ 26న పోలింగ్ జరిగిన తిరువనంతపురం స్థానంలో తాను సులువుగా గెలుస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు రెండు దశల్లో 190 స్థానాలకే పోలింగ్ జరిగింది. మరో ఐదు దశల పోలింగ్ జరగాల్సి ఉంది. నా సోర్స్ ప్రకారం ఇండియా కూటమికి అనుకూలంగా ఓటింగ్ జరిగింది. మాకు అనుకూలంగా విపరీతమైన వేవ్ ఉందని నేను చెప్పడం లేదు. ప్రభుత్వానికి అనుకూలంగా ట్రెండ్ లేదని మాత్రం స్పష్టంగా చెప్పగలను. 2014, 2019 ఎన్నికలతో పోలిస్తే బీజేపీ క్యాడర్‌లో ఈసారి జోష్, ఎమోషన్ లోపించింది. ఈ మార్పే బీజేపీని దెబ్బతీయబోతోంది" అని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ చెప్పారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పవనాలు వీయడం మొదలైందన్నారు. నేను క్రికెట్ ఫ్యాన్‌లా స్కోర్లను అంచనా వేయను. గెలుపోటములను మాత్రమే అంచనా వేస్తాను. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మెజారిటీని కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంది. గత ఎన్నికల్లో బీజేపీ ఆరు రాష్ట్రాల్లో సీట్లన్నీ గెల్చుకుంది. మూడు రాష్ట్రాల్లో ఒక్క సీటు తప్ప మిగతావన్నీ గెలిచింది. రెండు రాష్ట్రాల్లో రెండు సీట్లు తప్ప మిగతావన్నీ గెలిచింది. ఇది పునరావృతం కాకపోవచ్చు" అన్నారు. ''హరియాణాలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ సీట్లేం గెలవలేదు. కానీ ఈసారి అక్కడ మాకు 57 సీట్లు వచ్చే సూచనలు ఉన్నాయి. గత ఎన్నికల్లో మేం కర్ణాటకలో ఒకే సీటును గెలిచాం. ఈసారి అక్కడ 20 వరకు సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు" అని ఆయన విశ్లేషించారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో 2014లో బీజేపీకి ఓటేసిన ఓ యువకుడు, పదేళ్ల తర్వాత కూడా తనకు ఉద్యోగం లేనప్పుడు బీజేపీకి ఎందుకు ఓటు వేస్తాడు ? గత పదేళ్లలో దేశ జనాభాలో 80 శాతం మంది ఆదాయం తగ్గిపోయిందని ఆర్థికవేత్తలందరూ చెబుతున్నారు. ఈ 80 శాతం మంది తమను దుస్థితిలోకి నెట్టిన బీజేపీకి ఎందుకు ఓటు వేస్తారు? 2014 ఎన్నికల్లో బీజేపీ అభివృద్ధిపై ఊదరగొట్టింది. 2019లో పుల్వామా ఉగ్రదాడి, బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్‌లను వాడుకుని మోదీ గెలిచారు. ఈసారి అలాంటి అంశాలేవీ బీజేపీకి లేవు" అని శశిథరూర్ విశ్లేషించారు. అయోధ్య రామమందిరం, రిజర్వేషన్ల అంశాలు ఇక బీజేపీకి లబ్ధి చేకూర్చవని అన్నారు. హిందూ, ముస్లింలను విభజించి, ఉద్వేగం పండించి, ఓట్లు అడగడం ద్వారా కాషాయ పార్టీ విజయం సాధించడం అసాధ్యమని చెప్పారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని పాక్ ఆరాటం

మొదటిపేజీ తరువాయి

మీడియా పోస్టులను ఉద్దేశించి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆనంద్, ఖేడా లోక్‌సభ స్థానాల బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా సెంట్రల్ గుజరాత్‌లోని ఆనంద్లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. "భారత్‌లో బలహీన సర్కారు ఉండాలని మన శత్రువులు కోరుకుంటున్నారు. 26/11 ముంబయి దాడుల నాటి ప్రభుత్వం, 2014కు ముందున్న సర్కారు మళ్లీ అధికారంలోకి రావాలని వాళ్లు ఆశపడుతున్నారు" అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్ మేనకోడలు మరియా ఆలం ఓట్ జిహాద్‌కు పిలుపునివ్వడంపై మోదీ మండిపడ్డారు. "మనం ఇప్పటివరకు లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ గురించి విన్నాం. ఇప్పుడు ఇండి కూటమి నేతలు ఓట్ జిహాద్ గురించి చెబుతున్నారు. ఓట్ జిహాద్ గురించి చెబుతోంది మదర్సాలో చదువుకున్న వారు కాదు. బాగా చదువుకున్న ముస్లిం కుటుంబానికి చెందిన మహిళ ఈ వ్యాఖ్యలు చేశారు. జిహాద్ అంటే ఏమిటో మీ అందరికీ తెలుసు. ఈ విధమైన వ్యాఖ్యలు చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. దీన్ని ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఖండించలేదే?" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు కట్టబెట్టేందు కోసం రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. ఈ విధమైన రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వబోమని బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లకు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని మోదీ డిమాండ్ చేశారు.

# కేసీఆర్ బస్సు యాత్ర రీ షెడ్యూల్

మొదటిపేజీ తరువాయి

రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది.

### కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ ఇదే

ఈ నెల 3వ తేదీన (శుక్రవారం) సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. ఈ నెల 4వ తేదీన (శనివారం) సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. ఈ నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది.

# రేవంత్ పోస్ట్ చేసిన సర్క్యులర్ ఫేక్

- కాదని నిరూపిస్తే నేను జైలుకు వెళ్లేందుకు రెడీ
- విద్యుత్ సమస్య ఉందని చీఫ్ వార్డెన్ నోటీసులు ఇచ్చింది నిజం
- ఓయూ విద్యార్థులకు నీటి కోసం ఉద్యమించింది నిజం
- ఇందుకు సంబంధించిన వీడియోలు ఉన్నాయి
- మా నేత క్రిశాంక్ ను అన్యాయంగా అరెస్ట్ చేశారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ లో పోస్ట్ చేసిన సర్క్యులర్ ముమ్మాటికీ ఫేక్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాదని తేలితే తాను జైలుకు వెళ్లేందుకు రెడీగా ఉన్నానన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. రేవంత్ ట్వీట్ చేసిన సర్క్యులర్ ఫేక్ కాదని నిరూపిస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల ఉస్మానియాలో జరిగిన పరిణామాలను వివరించారు. 'మార్చి 18న ఓయూ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేశారు. నెల రోజుల పాటు హాస్టల్స్, మెస్‌లు మూసివేస్తున్నాం. తీవ్రమైన నీటి కొరత, విద్యుత్ సమస్య ఉందని, విద్యార్థులు హాస్టల్స్ ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని చీఫ్ వార్డెన్ నోటీసులు ఇచ్చారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఓయూ విద్యార్థులు ఉద్యమించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఉన్నాయి. దాదాపు 11 రోజుల తర్వాత కేసీఆర్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ఓయూ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసులను, విద్యార్థుల ఆందోళనలను ట్యాగ్ చేస్తూ ఓయూలో కూడా మంచినీటి కొరత, విద్యుత్ కొరత ఉందని చెప్పి హాస్టళ్లను మూసివేస్తున్నారని పేర్కొన్నారు. కనీసం మంచినీళ్లు, కరెంట్ ఇవ్వలేకపోతున్నారు అని కేసీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ 29న మ. 3.46కు ట్వీట్ చేస్తే.. వెంటనే చీఫ్ వార్డెన్‌కు రిజిస్ట్రార్ నుంచి షోకాజ్ నోటీసు జారీ అయింది. ఓయూలో నీటి, కరెంట్ కొరత లేదు.. హాస్టళ్లను, మెస్‌లను మూసివేస్తున్నట్లు ఎందుకు నోటీసులు ఇచ్చారో వివరణ ఇవ్వాలని చీఫ్ వార్డెన్‌కు నోటీసులు జారీ అయ్యాయి. ఇంకా విచిత్రంగా ఎస్పీడీసీఎల్ నుంచి ఇంకో నోటీసు.. ఎంత అజ్ఞానులంటే.. వైస్ చాన్స్‌లర్‌కు బదులుగా వైస్ చైర్మన్ అని రాశారు. మీరు(వీసీ) మిస్ గైడ్ చేశారు.. వెంటనే వివరణ ఇవ్వాలని ఎస్పీడీసీఎల్ వారు అడిగారు. విద్యుత్ కొరత లేదని చెప్పారు. ఇక తెల్లారి సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. కేసీఆర్‌ను చూస్తుంటే గోబెల్ పుట్టినట్టు ఉందన్నారు. 2023 మేలో కూడా ఇలాగే నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో విద్యుత్, నీటి కొరత ప్రస్తావించినట్లు రేవంత్ రెడ్డి ఒక నోటీసు పెట్టి ఇరుక్కుపోయారు. సీఎం పెట్టిన నోటీసు కూడా ఫేక్ అని ఓయూ విద్యార్థుల నుంచి వందల మేసేజ్‌లు వచ్చాయి' అంటూ కేటీఆర్ వివరించారు. తప్పు చేసింది ముఖ్యమంత్రి అయితే తమ నేత క్రిశాంక్ ను అన్యాయంగా 14 రోజులు రిమాండ్ కు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు.

# చేవెళ్లలో కమల వికాసం..!

- కీలకం కానున్న గ్రామీణ పట్టణ ఓటర్లు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీలనున్న మైనార్టీ ఓట్లు
- బలమైన సత్సంబంధాలతో గట్టెక్కనున్న కొండా
- రంజిత్ రెడ్డి అభివృద్ధి చేయలేదని ఓటర్లలో అసంతృప్తి
- పాత, కొత్త కాంగ్రెస్ నేతల్లో లోపించిన సమన్వయం
- చాపకింద నీరులా వ్యూహాలతో దూసుకుపోతున్న బీజేపీ
- గ్రామీణ ప్రాంతాల్లో విశ్వేశ్వర్‌రెడ్డి జోరుగా ప్రచారం
- పట్టణ ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తున్న మోదీ క్రేజ్
- రాజేంద్రనగర్, మహేశ్వరంలో కీలకం కానున్న ఎంఐఎం వైఖరి
- కీలకం కానున్న శేరిలింగంపల్లి సెటిలర్, టెకీల ఓట్లు
- కాంగ్రెస్ పార్టీకి రంజిత్ రెడ్డి రాక నష్టం చేస్తుందా?
- ఏమాత్రం ప్రభావం చూపని కాసాని అభ్యర్థిత్వం




### ఘనమైన చరిత్ర

చేవెళ్ల పార్లమెంట్ స్థానం 2007లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్పడింది. అంతకుముందు ఇది హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉండేది. 2019 వరకు చేవెళ్ల స్థానానికి మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. 2009లో జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన సీనియర్ నేత ఎస్. జైపాల్ రెడ్డి విజయం సాధించారు. టీడీపీ అభ్యర్థి ఏపీ జితేందర్ రెడ్డిపై 18,532 ఓట్ల మెజార్టీతో ఆయన విజయం సాధించారు. చేవెళ్ల నుంచి గెలుపొందిన జైపాల్ రెడ్డి.. కేంద్రం మంత్రి పదవి చేపట్టారు. చేవెళ్ల స్థానం నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వరుసగా 3 సార్లు మూడు ప్రధాన పార్టీల నుంచి బరిలో నిలవడం గమనార్హం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం రంగారెడ్డి, వికారాబాద్ రెండు జిల్లాల్లో విస్తరించి ఉంది. ఇక బీఆర్ఎస్ అభ్యర్థిగా బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను బరిలోకి దిగారు. సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి.. ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచారు.

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

బీజేపీ నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బరిలో నిలిచారు. గతంలో ఎంపీగా పనిచేయడంతో పాటు.. స్థానికంగా పట్టు ఉండటం.. అన్ని రాజకీయ పార్టీల నేతలతో సత్సంబంధాలు ఉండటం.. మోదీ ఛరిష్మా కలిసి వస్తుందని కమలనాథులు లెక్కలు వేస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో రాజేంద్రనగర్, మహేశ్వరం అసెంబ్లీ స్థానాల్లో మైనార్టీ ఓట్లు చాలా కీలకంగా మారే ఛాన్స్ ఉంది. ఎంఐఎం పార్టీ ప్రత్యేకంగా అభ్యర్థిని నిలబెడుతుందా ? లేదంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో పరోక్షంగా ఎవరికైనా సపోర్ట్ చేస్తుందా ? అనే దానిపై ఆసక్తి నెలకొంది. ఏదేమైనా మైనార్టీ ఓట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ చీల్చినట్టయితే, చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో కమలం వికసించడం మాత్రం ఖాయం అని రాజకీయ పండితులు లెక్కలు కడుతున్నారు.

### ప్రచారంలో విశ్వేశ్వర్‌రెడ్డి దూకుడు

గులాబీ పార్టీ బీసీ నినాదం, హస్తం పార్టీ అభివృద్ధి మంత్రం, బీజేపీ మోదీ గ్యారంటీతో ప్రజల్లోకి వెళ్తున్నాయి. ఓడిపోయిన చోటే గెలుపు రుచి చూడాలనే తపన, పంతంతో మూడోసారి బీజేపీ తరఫున బరిలోకి దిగిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, క్షేత్ర స్థాయిలో విస్తృతంగా తిరుగుతున్నారు. మోదీ మానియా తనకు కలిసొస్తుందే భావనతో ప్రచారంలో దూకుడు పెంచారు. గ్రామాల్లో గడపగడప చుట్టొచ్చిన ఆయన మోదీ గ్యారంటీలనే ప్రస్తావిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ కమలం పార్టీ మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో రెండో స్థానంలో నిలిచి ఉనికి కాపాడుకుంది. మరోసారి ఓటర్లు అండగా నిలిస్తే.. విజయం ఫక్కా అని భావిస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోరు, అభ్యర్థుల మార్పు తనకు ఖచ్చితంగా కలిసి వస్తుందని విశ్వేశ్వర్‌రెడ్డి కొండంత ఆశతో ఉన్నారు.

### బీఆర్ఎస్ టూ కాంగ్రెస్.. ఫ్చ్..

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దింపారు. తన అభ్యర్థిత్వం ఖరారైన వెంటనే తన వర్గంతో కలిసి రంగంలోకి దిగిన రంజిత్ రెడ్డి స్థానిక నేతలతో కల్వలేకపోతున్నట్లు తెలుస్తోంది. రంజిత్ రాకను సీనియర్ నేతలు బాహటంగానే వ్యతిరేకిస్తున్నారు. దీంతో రేవంత్ క్షేత్రస్థాయిలో మంతనాలు సాగించిన పరిస్థిల్లో మార్పుల రానట్లు తెలుస్తోంది. ఇప్పుడు చేవేళ్ల పరిధిలో మూడు కీలక నియోజకవర్గాల్లో క్యాడర్ రంజిత్‌రెడ్డికి ప్రతికూలంగా మారినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ క్యాడర్ రంజిత్‌రెడ్డి రాకను మొదట్లో వ్యతిరేకించగా సయోధ్య కుదిర్చారు. దీంతో రంజిత్‌రెడ్డి గెలుపునకు కలిసికట్టుగా పనిచేస్తామని నేతలు ప్రకటించినా.. వాస్తవంగా ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డ మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జి కేఎల్‌ఆర్ సైతం రంజిత్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని తొలుత వ్యతిరేకించవారే. ఇప్పుడ ప్రచారంలో అందరు నేతలు కలిసికట్టుగా కనిపిస్తున్న లోలోన వేరే తీవ్రఅసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు.

### మూడు సార్లు ముగ్గురు ఎంపీలు

2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డిపై 73,023 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. 2019లో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి హస్తం గుర్తుపై బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన జి. రంజిత్ రెడ్డి విజయం సాధించారు. రంజిత్ రెడ్డికి 528,148 ఓట్లు రాగా.. కొండాకు 513,831ఓట్లు వచ్చాయి. 14,317 ఓట్ల స్వల్ప మెజార్టీతో రంజిత్ రెడ్డి విజయం సాధించారు.

### ఈసారి సీన్ రివర్స్ ఖాయం

2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ గాలి వీచినా.. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మాత్రం కారు జోరు కనిపించింది. ఈ పార్లమెంట్ పరిధిలో మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. మొదటి నాలుగు నియోజవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. మూడు స్థానాల్లో మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. వికారాబాద్ నుంచి విజయం సాధించిన గడ్డం ప్రసాద్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్నారు.

### వారి ఓట్లే కీలకం

చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మొత్తం 29,38,3270 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 15,04,260 మంది కాగా.. మహిళలు 14,33,830 మంది, ఇతరులు 280 మంది ఉన్నారు. నియోజకవర్గం పరిధిలోని ఉన్న సెటిలర్ల ఓట్లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితులున్న ఈ ఎంపీ సీటుపై మూడు ప్రధాన పార్టీలు గురిపెట్టాయి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, సాఫ్ట్‌వేర్ రంగానికి ఆయువుపట్టు హైటెక్ సిటీ కూడా చేవెళ్ళ పరిధిలోకే వస్తాయి. అందుకే ఈ పార్లమెంట్ సీటు మీద పట్టు సాధించడానికి పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.







# త్రివేణి విద్యార్థులకు ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అభినందనలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో మియాపూర్ త్రివేణి విద్యార్థులు 11 (పదకొండు) మంది 10 కి 10 పాయింట్లు సాధించి విజయఢంకా మ్రోగించారు.10కి 10 పాయింట్లు సాధించిన విద్యార్థులు బి. కీర్తిసాయి తేజెస్వే, ఓ. పూజ్య, ఆర్ దీక్షిత, కె. ప్రణవి, కె. అర్జునాదేవి, బి. శ్రీహిత, "కృతిక శ్రీ మహా, కె.శ్రీహర్షిణి, కె. లీలా సాయి చరణ్, సాయిచరణ్, ఎస్, వెంకట సాయి 3. హిమేంద్ర సాయి,తన్నయ్ కౌండిన్యలను ఎమ్మెల్యే గాంధీ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్లోను బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థులతో పాటు ఎమ్మెల్యే గాంధీని కలిసిన సి.ఆర్.డీ.సాయి నరసింహరావు, ప్రిన్సిపాల్, లక్ష్మి ప్రసన్న, హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వరరావులను అభివందించారు.





# కంటోన్మెంట్ లో నివేదిత, మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

- మాజీ మంత్రి తలసాని

**విశాలభారతి,కంటోన్మెంట్:**కంటోన్మెంట్ లో నివేదితకు భారీ మెజార్టీ ఖాయమని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.సాయన్న కూతురు నివేదితకు స్థానిక ప్రజలంతా మద్దతుగా నిలిస్తారని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని పేర్కొన్నారు.మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలోనూ గులాబీ జోరు సాగుతుందని వివరించారు. స్థానిక కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నేతలతో పాల్గొన్న ఆయన కీలక సూచనలు చేశారు. కంటోన్మెంట్ తో దివంగత ఎమ్మెల్యే సాయన్న 35 ఏళ్లు అనుబంధం ఉందని ఈ సందర్బంగా గుర్తుచేశారు. కంటోన్మెంట్ ప్రజలంతా సాయన్న కుటుంబ సభ్యులేనన్నారు. సాయన్న బిడ్డగా నివేదితకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని.. ప్రచారంలో అద్భుత స్పందన వస్తోందని తలసాని తెలిపారు. రాజకీయాలు నివేదితకు కొత్తకాదని, సాయన్న చివరిరోజుల్లో నివేదిత ఆయన వెంటే ఉన్నారని గుర్తుచేశారు. ఏడాదికాలంలో తండ్రిని,చెల్లిని కోల్పోయిన నివేదితకు ప్రజలు దీవెనలు అందించాలని తలసాని కోరారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో కంటోన్మెంట్ లో సాయన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తలసాని తెలిపారు. డిఫెన్స్ ప్రాంతం అయినప్పటికీ అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపారని గుర్తుచేశారు. అందుకే కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో సాయన్నకు సుస్థిరస్థానం ఉందన్నారు. సాయన్న బిడ్డ నివేదితను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తలసాని స్పష్టం చేశారు.నివేదిత గెలుపు కోసం ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కష్టపడి పని చేస్తున్నారని అభినందించారు. అటు మల్కాజ్ గిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధిస్తారని తలసాని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీల ఎంపీ అభ్యర్థులిద్దరూ నాన్ లోకల్ వారేనని... లోకల్ అయిన రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు. మరోవైపు కేసీఆర్ బస్సు యాత్ర మొదలవ్వగానే ఇతర పార్టీలకు భయం పట్టుకుందని తలసాని వివరించారు. కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం సరికాదన్నారు. క్రిశాంత్ అరెస్టును,తలసాని తీవ్రంగా ఖండించారు. ఫేక్ కంప్లయింట్ లతో అరెస్టులు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో చూడాల్సిన అవసరముందని తలసాని వెల్లడించారు. అంతకుముందు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కంటోన్మెంట్ లో ప్రచారసరళి గురించి నేతలను అడిగి తెలుసుకున్నారు. కీలకమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో నివేదిత కంటతడి

- తండ్రి సాయన్నపై కళాకారుడి పాటకు చెమ్మగిల్లిన కండ్లు

**విశాలభారతి, కంటోన్మెంట్:**సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డు పరిధిలోని ఆదర్శ్ నగర్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న, మాజీ బోర్డు సభ్యులు లోక్ నాథ్ కలిసి బస్తీ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓ కళాకారుడు పాడిన పాట అందరినీ కంటతడి పెట్టించింది. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందితను గుర్తుచేస్తూ ఆయన పాడిన పాటకు నివేదిత కంటతడి పెట్టుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలంతా బీఆర్ఎస్ కు నివేదితకు అండగా ఉంటామని జయజయ ధ్వానాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న వెన్నంటి ఉంటామని శబధం చేశారు . నివేదితను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పింజర్ల మురళి యాదవ్, జంగాల మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్, బీజేపీని ఏడు కందేల లోతులో పాతేద్దాం

- కుట్రలు ఒకరివి, మత విద్వేషాలు మరొకరివి
- దమ్మాయి గూడెం ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- రఘురాంరెడ్డితో కలిసి ప్రచారం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఈ లోక్ సభ ఎన్నికల్లో బీ ఆర్ఎస్, బీజే పీలను ఏడు కందేల లోతులో పాతిపెడదామనీ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. దమ్మాయి గూడెం లో గురువారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి తో కలిసి ప్రచారం లో మాట్లాడారు. మాయ మాటలు చెబుతూ.. బీ ఆర్ఎస్ఎస్ పదేళ్లు కాలం వెళ్లదీసింది అని అన్నారు. అప్పుడు దోచుకొని, అంతా దాచుకొని ఇప్పుడు తమ సర్కారు పై కే సీఆర్ విమర్శలు చేస్తున్నాడు అని న్నారు. ప్రాజెక్టుల పేరుతో ఖజానా అంతా తన ఇంట్లోకి పంపుకున్నాడు అని ఆరోపించారు.నాగార్జున సాగర్ నీటిని ప్రక్క రాష్ట్రానికి తరలించి రైతుల పంటలు ఎండేలా చేశాడని అన్నారు. బస్సు యాత్ర పేరిట కర్ర పట్టుకొని తిరుగుతూ.. కళ్లబొల్లి మాటలు చెబుతున్నాడు అని అన్నారు. మిషన్ భగీరథ పథకం లో భారీ అవినీతికి పాల్పడ్డాడు అని తెలిపారు. అప్పుడు యూనిట్ విద్యుత్ ను పక్క రాష్ట్రాల నుంచి రూ.20కు పైనే పెట్టీ కొని..సొమ్ము దోచుకున్నారు అని, తమ సర్కారు రూ.3.50 కే కొంటోంది అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ఏ పల్లె లో కూడా మంచినీటి సమస్య రానియ్యమని మంత్రి పొంగులేటి అన్నారు.

### బీజేపీతో దోస్తీ కట్టిన బీఆర్ఎస్..

కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమను విస్మరించింది అని, అధికారంలో ఉన్నప్పుడు కేసిఆర్ ఒత్తిడి తేలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రశ్నిస్తే జైలుకి పోతాడనే భయం ఆయనలో ఉంది అని అన్నరు. పగలేమో విమర్శలు, రాత్రి కేమో బీ జేపీ తో మంతనాలు చేస్తుంటారు అని ఆరోపించారు. ఖమ్మం సభలో నామాను గెలిపిస్తే కేంద్రంలో మంత్రిని చేస్తానని కేసీఆర్ అన్నారని, తద్వారా వారి రహస్య స్నేహం బట్టబయలు అయిందని చెప్పారు. అధికారంలోకి వస్తే హిందువుల మంగళసూత్రాలు ముస్లీంలకు ఇస్తారని బీ జేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొడుతోంది అని తెలిపారు. ప్రజా సేవ కోసం పోటీ చేసిన రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### అందరి సమన్వయంతో పనిచేస్తా: రఘురాం రెడ్డి

ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి, తుమ్మల,



పొంగులేటి, రాజ్య సభ సభ్యురాలి సమన్వయంతో అభివృద్ధికి పాటు పడతా అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి అన్నారు. దొంగ మాటలు చెప్పే బీ ఆర్ఎస్, బీజేపీ లను నమ్మొద్దు అని కోరారు.

### మీ వెన్నంటి ఉంటాం..

ప్రజలందరికీ వెన్నంటి ఉంటామని, అండగా నిలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కొత్తగూడెంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమక్షంలో వివిధ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మీకు ఏ కష్టం వచ్చినా.. నేనుంటా అని అన్నారు. బీజేపీ, దాని బీ పార్టీ అయిన బీఆర్ఎస్ లు రెండూ కలిసి డ్రామా ఆడుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే నామాను గెలిపిస్తే.. కేంద్రంలో మంత్రి పదవి లభిస్తుంది అని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ అక్రమంగా సంపాదించిన డబ్బులను పక్క రాష్ట్రాల్లో జాతీయ పార్టీ పేరుతో ముట్టజెప్పాడని తెలిపారు. బీజేపీ తో లోపాయకారి ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వస్తే నీళ్లు, కరెంట్ ఉండవు అంటున్న కేసీఆర్ ..మీ సర్కార్ ఉన్నప్పుడు.. జలాలను ఎందుకు వృధా చేశావని, పక్క రాష్ట్రానికి ఎందుకు పంపావని ప్రశ్నించారు. పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించేలా చూడాలని కోరారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం తమ ప్రాణాలను అర్పించార నీ, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ పంథానే రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారు

- సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్
- బయటకు రావడంతో కరీంనగర్ మంత్రితో ఒప్పందం
- నేను, రేవంత్, హరీశ్ కూడా బాధితుడే
- ఈ కేసును సీబీఐ, ఎన్ఐఏకు అప్పగించాలి: బండి సంజయ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది తెలిసిందేనని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అనుమానం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో అధికారులు, రాజకీయ నేతలు ట్యాపింగ్ బాధ తప్పిందని భావించినా, ఇప్పుడు మళ్లీ ఫేస్ టైమ్, సిగ్నల్ యాప్ ల ద్వారా మాట్లాడుకునే దుస్థితి వచ్చిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ పంథానే రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని విమర్శలు చేశారు. తాను ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతి సందర్భంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై తనపై ఎదురుదాడి చేస్తున్నాయని విమర్శలు చేశారు. దీనికి పెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసన్నారు. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అసలు ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని బండి తెలిపారు. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని, అయినా కేసీఆర్ పై చర్యలెందుకు తీసుకోవడం లేదని సంజయ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు కూడా బాధితుడేనన్నారు. ప్రజా సమస్యలపై పోరాడి ఫాంహౌజ్ నుంచి ధర్నా చౌక్ కు కేసీఆర్ లాక్కొచ్చాననే కోపంతో తనను టార్గెట్ చేశారన్నారు. తమ కుటుంబసభ్యులు, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఒక అధికారి తన వద్దకు వచ్చి చెప్పారని, తాను వాడే సిమ్ కార్డు డూప్ సిమ్ తీసుకుని తమ ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. తమ ఇంటి వద్ద ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో, గుడి సమీపంలో వాహనాలను ఉంచి ట్యాప్ చేశారని బండి ఆరోపించారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి ఫోన్లు ట్యాప్ చేశారని బండి సంజయ్ తెలిపారు. రాధాకిషన్ రావు ప్రతిమ హోటల్ లోని 314 రూంలో ఉంటూ(బిల్లులు చెల్లించకుండా) ఫోన్ ట్యాప్ చేశారన్నారు. తనతో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వారి డబ్బులు పట్టుకున్నారని బండి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు ప్రభాకర్ రావు తన వియ్యంకుడు అశోక్ రావు ద్వారా ఈ తతంగమంతా నడిపారని బండి వ్యాఖ్యానించారు. అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని బండి ఆరోపణలు చేశారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రావేనని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెరపైకి తీసుకొచ్చారని తెలిపారు. రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు కోట్ల నగదు అందజేశారని సంజయ్ తెలిపారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు అమెరికాలోని అశోక్ రావు కూతురి ఇంట్లోనే ఉంటున్నాడని బండి వివరించారు.

# భానుకిరణ్‌కు హైకోర్టులో చుక్కెదురు

- సూరి హత్య కేసులో యావజ్జీవ శిక్ష
- 12 ఏళ్లుగా జైల్లో ఉన్న భాను
- బెయిల్ మంజూరుకై హైకోర్టు కోరారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో పరిటాల రవి హత్య కేసులో నిందితుడైన గంగుల సూర్యనారాయణరెడ్డి అలియాస్ మద్దెలచెరువు సూరి హత్య కేసులో యావజ్జీవ శిక్ష పడిన ఎం. భానుకిరణ్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయింది. భాను హైకోర్టులో దాఖలు చేసిన అప్పీలులో బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. మద్దెల చెరువు సూరి హత్య కేసులో భానుకిరణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. 2011 జనవరి 4వ తేదీన సూరిని హైదరాబాద్‌లోని సనత్‌నగర్ నవోదయ కాలనీలో సూరిని, భానుకిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసు విచారించిన నాంపల్లి కోర్టు 2018 డిసెంబర్‌లో భానుకిరణ్‌కు జీవితఖైదు విధించింది. నాంపల్లి కోర్టు విధించిన జీవితఖైదును సవాల్ చేస్తూ భానుకిరణ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. అయితే, తెలంగాణ హైకోర్టు సైతం నాంపల్లి కోర్టు జీవితఖైదు విధించడాన్ని సమర్థిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. 2011లో మద్దెలచెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడైన భానుకు యావజ్జీవ శిక్ష విధిస్తూ 2018 డిసెంబరులో కింది కోర్టు ఇచ్చిన తీర్పు వెలువరించింది. దీనిపై భాను హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. అప్పీలుపై విచారణలో జాప్యం జరుగుతుండటంతో 12 ఏళ్లుగా జైలులో మగ్గుతున్నానని, బెయిల్ మంజూరు చేయాలంటూ భాను హైకోర్టును కోరారు. సూరిని తాను హత్య చేయలేదని, పోలీసులు తప్పుడు సాక్ష్యాధారాలు సమర్పించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. చేయని తప్పునకు జైల్లో ఉన్నారని బెయిల్ మంజూరు చేయాలని కూడా కోర్టును కోరారు. అందరి ముందు సూరి తరచూ తిట్టడంతోనే కక్ష్య పెంచుకున్న భానుకిరణ్ హత్య చేసినట్లు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు ఇదివరకే ముగిశాయి. భానుకిరణ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు వెలువరించింది.

# టీఎన్జీఎస్‌కి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది

**హైదరాబాద్, విశాలభారతి:**



జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖ ఉద్యోగులు నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని సాదరంగా కలిసి సుమారు పది నెలలుగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ బకాయలు, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు మరియు సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ విడుదల చేయటం లేదని తెలిపారు. మే, జూన్ మాసంలో పిల్లల పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, కాలేజ్ అడ్మిషన్లు మరియు ఇతర అత్యవసర పనులకి డబ్బు అవసరమైనందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. టీఎన్జీఎస్ యూనియన్ కి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని, ఉద్యోగులు అధైర్య చెందవలసిన అవసరం లేదని, సమస్యలు వెంటనే పరిష్కరించబడతాయని తెలిపారు.

# ఇంటి వద్దే ఓటింగ్

## రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో గురువారం నుంచి లోక్‌సభ ఎన్నికలకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకేరోజు కాకుండా వెసులుబాటును బట్టి శుక్ర, శనివారాల్లో కూడా హోంఓటింగ్ ప్రారంభంకానున్నది. రాష్ట్రవ్యాప్తంగా 23,248 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. హోం ఓటింగ్‌కు 806 బృందాలు, 885 రూట్లుగా ఎన్నికల అధికారులు విభజించారు. ఒక్కో బృందంలో పోలింగ్ అధికారులతోపాటు వీడియో చిత్రీకరణ బృందం కూడా ఉంటుంది. హోంఓటింగ్‌ను ఈ నెల 6 కల్లా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది

# మోడీతో రిజర్వేషన్లకు ముప్పు

- బీజేపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మోదీ, అమిత్‌షా,పదేళ్లలో రాష్ట్రానికి ఏమిచ్చారు
- కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా ఉండాలి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మోడీతో రిజర్వేషన్లకు ముప్పు ఏర్పడుతుందని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఓట్ల కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇవాళ నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి మద్దతుగా సూర్యాపేట జిల్లా మోతెలో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో టీమ్ ఇండియా క్రికెట్ జట్టులా తామందరం రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ఓట్ల కోసం రాష్ట్రానికి వస్తున్న మోదీ, అమిత్‌షా, నడ్డా పదేళ్లలో తెలంగాణకు ఏమిచ్చారో చెప్పాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్కు ఒక్క ఎంపీ స్థానం కూడా రావడం కష్టమేనని జోస్యం చెప్పారు. కోదాడ అభివృద్ధిలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిందేమీ విమర్శించారు. తన కంటే గొప్పగా కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పార్లమెంట్ ప్రజల తరఫున పోరాడుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు





## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

**నడిగూడెం, విశాలభారతి:** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యులు ఎదుర్కొంట సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నడిగూడెంలో జరిగిన కాంగ్రెస్ ప్రచార సభలో పాల్గొన్న మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ శాసన సభ్యులు ఉత్తం పద్మావతి, నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని కలిసి గ్రామీణ వైద్యులు వినతి పత్రం అందించారు. గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను ఖండించి వారిని కాపాడాలని కోరారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆధీనంలో శిక్షణ ఇచ్చి ఫస్టెయిడ్ సర్టిఫికెట్ ప్రభుత్వం పరంగా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూతూ్కరి వెంకటరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, నడిగూడెం మండల ఆర్ఎంపీలు,పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు,కార్యదర్శి సైదులు,గౌరవ అధ్యక్షులు దున్న వీరబాబు,తన్నీరు సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ గురుస్వామి,కోశాధికారి వీరబోయిన సైదులు,సీనియర్ వైద్యులు కామల్ల ప్రభాకర్,అర్జున్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన సమాచార కమిషనర్ ను కలిసిన దబ్బటి శేఖర్



**చౌటుప్పల్, విశాలభారతి:** సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు చౌటుప్పల్ షాదిఖానా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు గార్లను మర్యాదపూర్వకంగా సమాచార హక్కు రక్షణ చట్టం యాదాద్రిని భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటి శేఖర్ కలిశారు.



## కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** ఈనెల 13న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ పట్టణ కేంద్రంలోని బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 11,12 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని,బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, రెండు పార్టీలు కలసి దేశం, రాష్ట్రంలో ప్రజలమధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాలు,కులాలు ప్రాంతాల వారిగా విభజించి పరిపాలన కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతన్నాయని తెలిపారు.కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్ ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.రాష్ట్రవిభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ దేశ అభివృద్ధి, సార్వభౌమత్వం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన గాంధీ వారసుడు,దేశ వ్యాప్తంగా ప్రాణాలకు తెగించి పాదయాత్ర ద్వారా దేశ ప్రజల కష్టాలను తెలుసుకొని తీర్చే ఆలోచన, ఔదార్యం వున్న రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని,రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణలో ఉన్న అన్ని పార్లమెంట్ సీట్లు గెలవాలన్నారు. కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**తొర్రూరు, విశాలభారతి:** బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.తొర్రూరు పట్టణంలో స్థానిక అన్నారం క్రాస్ రోడ్డు వద్ద, మరియు శివాజీ నగర్ లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈకార్నర్ మీటింగ్స్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ధేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ అగ్ర ధేశాల సరసన నిలిచింది అని తెలిపారు.
దే
శంలో ఎక్కడ చూసినా మోడీ బీజేపీ హవా కొనసాగుతోంది అని ఈసారి తెలంగాణ లో ఖచ్చితంగా పదికి పైగా సీట్లు గెలువబోతుంది అని, వరంగల్ పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ రెండు లక్షల మెజారిటీ తో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాజ్యాంగం, రిజర్వేషన్ లపై అబద్దాలు విష ప్రచారం చేస్తూ రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని,తప్పుడు వాగ్దానాలతో, మోసపూరిత హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి మళ్ళీ, తప్పుడు ప్రచారం మొదలు పెట్టి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణా సమాజం మోసపోదని, విచక్షణ, చైతన్య వంతులైన తెలంగాణ ప్రజలు రేవంత్ కు కర్రు కాల్చి వాత పెట్టి చిత్తు చిత్తుగా ఓడించి సరియైన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా నాయకులు సాయిని ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం



**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందితో, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బ గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందని, సాధారణంగా వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే అని అన్నారు. వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం లాంటివి ఉంటాయని, వేసవికాలంలో నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి అని కోరారు. లేతవర్ణం, తేలికైన, కాటన్ దుస్తులు ధరించాలని , రోజూ కనీసం 15 గ్లాసుల నీళ్ళు త్రాగాలని పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం అవసరమని, శుభ్రంగా రెండు పూట్ల స్నానం చేయాలని భోజనం మితంగా చేయాలని, ఎండవేళ ఇంటి పట్టునే ఉండందని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి వంటివి తీసుకొని వెళ్ళాలని సూచించారు. ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలని, ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలని సూచించారు. వేసవిలో మండు వేసవిలో, తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదని, సూర్యకిరణాలకు, వేడిగాలికి గురికారాదని, రోడ్ల మీద చల్లని, రంగు పానీయాలు త్రాగరాదని, రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదని మాంసాహారం తగ్గించాలి, మద్యం సేవించరాదు, ఎండ వేళల్లో శరీరంపై భారం పడు శ్రమ గల పనులు చేయరాదని, నలుపు దుస్తులు, మందముగా వున్న దుస్తులు ధరించరాదని కోరారు. ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వచ్చినవారికి ప్రథమ చికిత్స వెంటనే చేయాలని, దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలని, ఫ్యాను గాలి చల్లని గాలి తగిలేలా ఉంచాలని , ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూగోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము (ఓఆర్ఎస్) త్రాగించవచ్చని, వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, ప్రోగ్రాం అధికారులు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండం వెంకట రమణ, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జయ, సంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ నజియా పాల్గొన్నారు.



## ఘనంగా విద్యుత్ వారోత్సవాలు

**తొర్రూరు, విశాలభారతి:** ఈనెల 01.05.2004 నుండి07.05.2024 మధ్య జరుగు విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని తొర్రూరు ,పెద్దవంగర,చిన్న వంగర సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిఇ మధుసూదన్ అధ్యక్షత వహించారు విద్యుత్ ప్రమాదాలని అరికట్టాలని, సున్నా విద్యుత్ ప్రమాదాల సంస్థగా మార్చాలని విద్యుత్ సిబ్బందికి సూచించారు. మరియు సిబ్బంది విదులు నిర్వహిస్తున్నప్పుడు మొదట పాటించవలసిన బాధ్యత సూత్రాల గురించి వివరించారు. అలాగే విద్యుత్ సిబ్బందికి భద్రత పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఈ మధుసూదన్ SAO సంతోష్ , ఏ డి చలపతిరావు , ఏఈలు వంశీ, యాకన్న రమేష్ బాబులు మరియు తొర్రూర్ సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశాలు జారీ



**మణుగూరు, విశాలభారతి :** సింగరేణి సెక్యూరిటీ కి అనుబంధంగా పనిచేస్తున్న హైదరాబాద్ కు చెందిన మురళి మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ పై నూతన గార్డుల నియామకంలో వస్తున్న అవినీతి ఆరోపణలపై మణుగూరు కు చెందిన సామాజిక కార్యకర్త గురువారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి కి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. వెంటనే స్పందించి డైరెక్టర్, కాంట్రాక్టర్ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని సింగరేణి విజిలెన్స్ అధికారులను ఆదేశించారని మణుగూరు ఏరియా సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, మణుగూరు ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీలో ఖాళీ భర్తీ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చి సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత మరియు స్థానిక నిరుద్యోగులకు రకరకాల పరుగు పందాలు పెట్టి వారికి ఉపాధి ఆశ చూపి వారిని మోసం చేసి ఒక్కో పోస్టు లక్ష నుండి లక్ష యాభయి వేలు వరకు ఇతరులకు స్థానికేతరులకు బ్యాక్ డోర్ లో అమ్ముకుంటూ కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఒకరకంగా మణుగూరు ప్రైవేటు సెక్యూరిటీలో ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతి మాఫియా పై సింగరేణి డైరెక్టర్లకు స్థానిక జిఎంకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశానని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి కూడా ఇప్పటికే ఫిర్యాదు చేశానన్నారు. ఇంత జరుగుతున్న స్థానిక కార్మిక సంఘాల నాయకులు నోరు మెదపకపోవడం బాధగా ఉందన్నారు.



## కలకుంట్ల యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కలకుంట్ల యాదగిరి(65) అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు,దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రాజుల రమేష్,చిలుకూరి నరసయ్య,కొంగ అశోక్,చింత ఎల్లయ్య,తోటకూరి రమేష్,రెడ్డి రాజుల కిష్టయ్య,రెడ్డి రాజుల చంద్రయ్య, వల్లపు యాకన్న,నీలారపు వెంకన్న,పాము వెంకటయ్య,జోగు ముత్తయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, ఫత్తేపురం శేఖర్,కార్పోతుల యాక స్వామి,తోటకూరి మహేష్,ఆకుల సంతోష్,రేగటి సోమన్న,ఉప్పుల ప్రకాష్,చిలుకూరి ఉమేష్,ఉప్పుల బాబు,లొడంగి యాకన్న,రెడ్డి రాజుల ఎల్లప్ప, తదితరులున్నారు.



## జోరందుకున్న కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం చిన్న వాల్గాట్ గ్రామములో గురువారం రోజున ఉపాధి కూలీల పనివద్దకు వెళ్లి ఎంపీ అభ్యర్దిగా జీవనరెడ్డిని గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి జీవనరెడ్డి మరదలు శోభా రాని ముఖ్య అదితిగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి ప్రజల మనిషి అని, ప్రలకోసమే ఆయన పరితపిస్తారని, వ్యవసాయ రంగం పైన పట్టు వున్నా వ్యక్తి అని,అలాంటి వ్యక్తిని ఎంపీ గా మనం గెలించుకుంటే రైతులకు లబ్ది చేకూతుందని ఆమె అన్నరు. మోదీ సంవత్సరానికి రెండు కోట్ల ఉపాధి కల్పిస్తామని అన్నారాని 10 సంవత్సరాలలో 20 కోట్ల ఉపాధి రావాలని మరి వచ్చిందా అని ఆమె అన్నారు. గరీబోని ఖాతాలలో 15 లక్షలు జమ చేస్తా అన్నాడని ఒక్కరి ఖాతాలో కూడా 15 లక్షలు జమ చేశాడ అని ఆమె ఆరా తీశారు. మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా జీవన రెడ్డి ని గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి, నర్సారెడ్డి, మైపాల్,ఎర్రన్న, రమేష్, చందర్ నాయక్ కార్యకర్తలు పాలుగోన్నారు



## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం తుంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల మహేందర్, జింక రాజు, ఎ శ్రీకాంత్, టి భూమా గౌడు, బి గంగాధర్, బిక్షపతి, టి గంగాధర్, మంగలి రవి, బి రాజేందర్, ఏ రాజు, సుమారు 50 మంది రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరిని ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గడిల రాములు, డిసిసి నాయకులు బాలరాజు నాయక్, జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, బాకారం రవి, బి రాజేశ్వర్ గౌడ్, బీసీ నాయకులు తోయేటి వినోద్, తూంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తేడ్ల లక్ష్మణ్, బి. లక్ష్మణ్ గౌడ్, జింక బాలరాజు ఎంపీటీసీ లింగం నాయక్, సర్పంచ్ సంగ్లు నాయక్ తదితరులు పాలుగోన్నారు.



## గంగాదేవి కళ్యాణ మహోత్సవానికి ఎర్రబెల్లికి ఆహ్వానం

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని కడవెండి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ గంగాదేవి కాటమరాజు కళ్యాణ మహోత్సవం ఈ నెల 4వ తేదీన గంగస్నానం, 5వ తేదీన కళ్యాణ మహోత్సవం ఉదయం 9:00 గంటలకు నిర్వహించబడునని కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావలసిందిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో కడవెండి గ్రామ పెద్దగొల్ల సుడిగెల యాదయ్య యాదవ్, సారిగొల్ల తోటకూరి మల్లయ్య యాదవ్, యాదవ సంఘం నాయకులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, ఎండి మజార్ పషా, గ్రామ పార్టీ అధ్యక్షలు తాటిపెల్లి మహేష్, మాజీ వార్డు సభ్యులు ఏరువ రైఫిల్ రెడ్డి, దొంటిక మహేష్, సులుగూరి మహేష్, జిట్టే కొమురయ్య, ఉడుత రాజ్ కుమార్, చెట్లపెల్లి రామచంద్రు, కవాటి భాస్కర్, వడ్డిచెర్ల కొమురయ్య, సుడిగెల మల్లేష్, భూషవేణి నాగన్న, సుడిగెల సంపత్, మద్దెబోయిన మహేష్, సుడిగెల స్వామి, మారుసాని రాజు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల యూనియన్ అధ్యక్షుని ఎన్నిక

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండల నూతన వికలాంగుల యూనియన్ ను గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మండల వికలాంగుల యూనియన్ అధ్యక్షునిగా రొండ్ల శ్రీనివాసరెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని, ఉపాధ్యక్షులు పి. రాజశ్రీ, కార్యదర్శి లింగం, సహాయ కార్యదర్శి ఏ. విజయ్ కుమార్, కోశాధికారిగా బోయిడి మంజులను ఎన్నుకోవడం జరిగిందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో వికలాంగులని చిన్నచూపు చూస్తున్నారని, వారికీ ఎవరు ఎలాంటి సహాయ సహకారాలు అందజేయడం లేదని, అందుకే మాకు మేమే సహాయ సహకారాలు చేకూర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ యూనియన్ ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే మండలములో ప్రతి నెల 10 వ తారీఖున ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామములో ఉన్నటువంటి వికలాంగులను ప్రోత్సహిస్తూ, రానున్న ఎలక్షన్లలో వికలాంగుల ఐక్యమత్యాన్ని చాటుకుందామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ జ్యోతి,సఫీయా బేగం,అంబర్లాల్,ఆంజనేయులు,ప్రశాంత్,పోతన్న, అమర్నాథ్ తదితరులు పాలుగోన్నారు.

# వడదెబ్బకు నివారణకు జాగ్రత్తలు అవసరం

■ డాక్టర్ దుర్గాభవాని



**పినపాక, విశాలభారతి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వ్యవసాయ రైతన్నలు వడ దెబ్బ నివారణకు అధిక స్థాయిలో జాగ్రత్తలు అవసరం అని జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణానికే ప్రమాదకరమని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని పలు సూచనలు చేశారు. గురువారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ వడ దెబ్బ కొన్ని అనివార్య కారణాల వల్ల వస్తే బాధితుడు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకూడదన్నారు. వెంటనే నాటు మందులు వాడ కూడదన్నారు. ఆర్ ఎం పి డాక్టర్ల సలహాలకు దూరంగా ఉండాలని అందుబాటులో ఉండే ప్రభుత్వ పి హెచ్ సి కి వెళ్లి నెలకొన్న సమస్యపై డాక్టర్ సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. వడ దెబ్బ వస్తే డీహైడ్రేషన్ కావడం అంటే నోటిలో తేమ లేకపోవడం, చెమటలు పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, నీరసంగా సొమ్మసిల్లడం, వణుకు పుట్టడం, మగత నిద్ర, కలవరింతలు కనపడుతాయన్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే మొదట తరుచుగా నీళ్లు తాగడం ఉత్తమం అన్నారు. శరీరం సహకరించే అంత నీళ్లు తీసుకొవడం ముఖ్యం అన్నారు. ఎండలు తాపాన్ని అధికమించాలి అంటే ద్రవ పదార్థాలైనా నీళ్లు, రసాలు, కొబ్బరి నీళ్లు, పలుచని మజ్జిగ, ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ వంటివి వాడటం మంచిదన్నారు. రోజుకు సుమారు 15 గ్లాసులు వాటర్ తీసుకోవాలని, లేత వర్ణం, తేలికైన కాటన్ దుస్తులు ధరించాలన్నారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం చేయలన్నారు. రోజుకు రెండు సార్లు స్నానం చేయడం, భోజనం మితంగా భుజించడం చేయలన్నారు.



# మోదీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

■ ఘనంగా మే డే వారోత్సవాలు

**సిరికొండ, విశాల భారతి** దేశంలో కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అమ్మి వేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దించాలని ఐ.ఎఫ్.టి.యు. నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో 138వ మే డే వారోత్సవాలాను పురస్కరించుకొని ఎర్ర జెండాలు ఎగురవేసి చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్. రమేష్ మాట్లాడుతూ.. దేశంలో కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక రక్షణ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి, కార్మిక హక్కులను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక, కర్షక ,ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి, గద్దె దించాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంకు CPI(ML) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు M. లింబాద్రి, మండల నాయకులు E రమేష్, CPI(ML) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, P. రమ, మండల నాయకులు B. కిషోర్, కట్ట. రాములు, B. సర్పంచ్ సాయిలు, S. కిషోర్, R. పుష్పలత, M. ప్రదీప్, T.మనోజ్, S. రాజేశ్వర్, B. లావణ్య, S. లత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

■ సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**పాలకీడు, విశాలభారతి:** ఈనెల మూడో తేదీన హుజూర్నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగే హుజూర్నగర్ కోదాడ మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాల కౌన్సిల్ సభ్యుల సమావేశం జరగనున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గురువారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో విడుదల చేసిన పత్రికా ప్రకటనల నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ పార్టీ తన సంపూర్ణ మద్దతు నిచ్చేందుకు కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు ఈ సమావేశం ఉద్దేశించబడిందని ప్రధానంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అనుసరిస్తున్న తిరోగమన విధానాలను, క్షేత్రస్థాయిలోని సిపిఐ నాయకత్వానికి తెలియజేసి వారి ద్వారా గడపగడపకు రఘువీర్ రెడ్డి విజయానికి దోహదపడేలా కార్యకర్తలను సమయాత్తం చేయనున్నామని, నరేంద్ర మోడీ తాము ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ముస్లింల యొక్క రిజర్వేషన్లు ఎత్తివేస్తామని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారని ఇట్టి విషయాన్ని ప్రతి ఓటరుకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతిసిపిఐ కార్యకర్తపై ఉంది అని ఆయన అభిప్రాయపడ్డారు.



# ఎన్ఎస్ యుఐ సమావేశానికి బయలుదేరిన నాయకులు

**శాలిగౌరారం ,విశాలభారతి:** మండల కేంద్రం నుంచి గురువారం భువనగిరిలో నిర్వహించిన ఎన్ఎస్యుఐ ప్రస్తుత సాయి సమావేశానికి మండల ఎన్ ఎస్ యుఐ నాయకులు మిర్యాల సాయి ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ సందర్భంగా మిర్యాల సాయి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపునకు నిరంతరం కృషి చేస్తున్నమన్నారు. భువనగిరి గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రజా ఆదరణ ఉందన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చాయ్ పే చర్చలో ఆర్మూర్ ఎమ్మెల్యే



**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం దేగం గ్రామంలో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చాయ్ పే చర్చలో బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను రెండవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆలూరు విజయభారతి రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, నాయకులు బద్దంలింగారెడ్డి, కలిగోట్ గంగాధర్, కార్యకర్తలు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

■ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉంది
■ సిజింగ్ వాటికి రసీదులు అందించాలి
■ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని చెక్ పోస్టుల్లో తనిఖీలు మరింత వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. జిల్లా అంతట ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని తెలిపారు. అదేవిదంగా జిల్లాలో బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు అలాగే బ్యాంక్ లావాదేవీలు రూ. 5 లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై పర్యవేక్షించాలని తెలిపారు. పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై కూడా గట్టి నిఘా ఉంచాలని అలాగే రోజువారీ నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎఫ్. ఎస్ టిఎస్.ఎస్.టి టీమ్ లు నిరంతరం ముమ్మర తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదులు అందజేయాలని అలాగే బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే స్వాధీనం చేరుకున్న నగదు, బంగారం అలాగే ఇతర వస్తువులు బాధితులకు అందచేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ టీమ్స్ అక్రమ మద్యం సిజింగ్ చేయుటకు తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. లిక్కర్ తో పాటు ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో నల్ల బెల్లం, బేల్టు షాపుల నిర్వహణ కట్టడి చేయాలని సూచించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ ,ఎక్సైజ్ శాఖ సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు.పట్టుకున్న అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులకు బాధితులు ఆధారాలు చూపితే గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తదుపరి 24 గంటల లోపు అందచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని ,జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

■ మూల మలుపులతో తరచు ప్రమాదాలు



**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండల కేంద్రం నుండి మాయాపూర్, ఉమ్మెడ, బాద్గుణ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి మూలమలుపులతో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మూల మలుపుల వద్ద రహదారిని సూచించే సూచికలు పెట్టకపోవడం వలన వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రధాన రహదారి వెంబడి ప్రతిరోజు ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నవి. ప్రమాదాలకు గురైన వారు మృత్యువాత పడ్డారు.

**రోడ్డు వెంబడి ముళ్ళ పొదలు తొలగించాలి:**
నందిపేట మండలం నుండి ఆయా గ్రామాలకు వచ్చే వాహనదారులు రోడ్డు వెంబడి ముళ్ళ పొదలు ఉండడం వలన ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తించడం కష్టంగా మారింది. అదేవిధంగా అధికారులు స్పందించి రోడ్డును సూచించే సూచికలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇంతకు ముందు యువకులు రోడ్డును బాగు చేయాలని వినతి పత్రాలు అందజేసిన ఫలితం మాత్రం శూన్యమని తెలిసింది. ఇదే విషయంపై పంచాయతీరాజ్ జే ఈ బాలాజీని వివరణ కొరకు సంప్రదించగా ఫోన్ లైన్ లో అందుబాటులోకి రాలేదు.



# అనుమతులు లేని హాస్పిటల్ సీజ్

■ జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం ఆధ్వర్యంలోని అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకొని ఆస్పత్రులు నిర్వహించుకోవాలని, అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయి అర్హత పత్రాలు సమర్పించేంత వరకు ఆసుపత్రిని మూసి వేయనున్నట్లు తెలియజేశారు. వైద్యులు తమ అర్హతలను, రిజిస్ట్రేషన్ నెంబర్లను విధిగా ప్రదర్శించాలని, తప్పుడు ధ్రువ పత్రాలు, అర్హత పత్రాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు వ్యాధులను నిర్ధారించి ప్రభుత్వ వెబ్సైట్లో ఆన్లైన్ చేయాలని, దీనికి సంబంధించి ఇటీవల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించిన అధికారుల బృందంలో డాక్టర్ నిరంజన్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, అంజయ్య తదితరులు ఉన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి పెట్టాలి

■ ప్రశాంత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలి
■ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్




**సూర్యాపేట, విశాలభారతి:** ఎన్నికల నిర్వహణలో రూట్ మొబైల్ విధులు ప్రధానమైనవని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గురువారం అదనపు ఎస్పి నాగేశ్వర రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా తో కలిసి జిల్లా పోలీసు కార్యాలయం నందు నల్గొండ పార్లమెంట్ పరిధి సూర్యాపేట, తుంగతుర్తి అసెంబ్లీ సిగ్మెంట్ల పరిధి రూట్ మొబైల్స్ డ్యూటీ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై సలహాలు, సూచనలు అందించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఎన్నికల రూట్ ల నందు విధులు నిర్వర్తిస్తున్నప్పుడు ముఖ్యంగా ఆ మార్గం పై, ఆ మార్గంలో వచ్చే గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు మొదలగు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి, వాటి స్థితిగతులపై నిశిత పరిశీలన ఉండాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు ఎవ్వరూ ఉన్నారు, వారి అధికారిక ఫోన్ నంబర్ల, వివరాలు కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో, మార్గంలో ముఖ్యమైన విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం, ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడం విధులు కూడా రూట్ మొబైల్ సిబ్బందికి చాలా ముఖ్యమైనవి తెలిపినారు. సమావేశంలో అధనపు ఎస్పి నాగేశ్వర రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, డీఎస్పీ లు రవి, మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్ ఐ లు, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# భారీగా హస్తం పార్టీలో చేరికలు



**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని కౌల్పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గబ్బర్ సింగ్ దంపతులు అదేవిధంగా డొంకేశ్వర్ మండలంలోని అన్నారం మాజీ సర్పంచ్ మంగళవారం పోశన్న బి ఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బిఆర్ఎస్ క్యాడర్లో జోష్

**ఆర్మూర్ ,విశాల భారతి** గురువారం మాక్లూర్ మండలం అమ్రాద్ తాండ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నివాళులర్పించిన తీగల దయాకర్ గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** కోలుకొండ గ్రామానికి చెందిన BRS పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు,సీనియర్ నాయకుడు బీసు చంద్రమౌళి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. వారి వెంట ప్రధాన కార్యదర్శి చింత రవి,బిఆర్ఎస్ నాయకులు కొల్లూర్ సోమయ్య,కోల్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఎల్లేష్,మాజీ సర్పంచ్ కుర్నాల రవి,బోనగిరి యాక స్వామి,పాము మోహన్,ఎండి ఖాసీం,మాచర్ల బాబు,బొట్టు ఇంద్ర స్వామి,ప్రభాకర్ సార్, భాష్యం పెల్లి సతీష్,రాజు,చీకట్ల ఎల్లయ్య,స్వామి,నలుగురి పరశురాములు,చింత నరేష్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.



# వెలిచాల ఎంపీ కావాలని ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఎంపీగా గెలవాలని మండల నాయకులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వెలిశాల రాజేందర్ గెలుపు సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్మించి మౌలిక వసతులు కల్పించి అనేక రంగాల్లో ఉద్యోగాలను రాజ్యాంగాన్ని పరిరక్షించారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్, బిజెపి చేసింది శూన్యమని వారికి ఓటు అడిగే హక్కు లేదని గిరిజనుల హక్కులను రెండు ప్రభుత్వాలు హరించివేశాయని ఆరోపించారు. దేవుళ్ళ పేరు మీద పూట గడిపే పార్టీలకు రాజ్యాంగం యొక్క విలువ తెలువదని ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను తీసివేసి బడుగు బలహీన వర్గాలను దెబ్బకొట్టే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.



# కడియం కావ్యను పార్లమెంటుకు పంపండి

■ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర
■ రుణమాఫీ పేరుతో మోసం చేసింది బీఆర్ఎస్సే
■ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, విశాలభారతి:** ఎంపీ ఎన్నికల్లో కడియం కావ్యను గెలిపించి పార్లమెంటుకు పంపాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని చెన్నూరు, మైలారం, కొండాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో మైలారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఆమె ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం దళిత, గిరిజన, మైనారిటీ బీసీ వర్గాలకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని, అందుకే ఇష్టం వచ్చినట్లుగా తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీకే సరిపోలేదని అన్నారు. పథకాల పేరుతో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృధా చేశారని ఆరోపించారు. ఇక బీజేపీ కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను విడగొట్టేందుకు ప్రయత్నం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని అన్నారు. ఈసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం ఖాయమని, అలాగే రిజర్వేషన్లను ఎత్తి వేస్తారని హెచ్చరించారు. రాజ్యాంగం ఉండాలన్నా రిజర్వేషన్లు కొనసాగాలన్నా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అందుకే కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాగా ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు ఉన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండలంలోని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణ చందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో డాక్టర్ రాజశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి రాజేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు

- **సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం**

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని లస్మన్నపల్లిలో ప్రధాన రహదారిపై పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. గురువారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై కేసులు నమోదు చేశారు. అనంతరం ఎస్సై జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు.వాహనదారులు తప్పనిసరిగా దృవికరనపత్రాలు, లైసెన్సులు ,ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం డిస్ట్రిబ్యూటర్ సెంటర్ల పై నిఘా ఉండాలి

**వనపర్తి విశాల భారతి:**మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఈ.వి.యం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి సూచించారు. గురువారం మధ్యాహ్నం ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి వనపర్తి లోని చిట్యాల మార్కెట్ యార్డు గోదాములో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటరును పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ సిబ్బందికి ఇవ్వాల్సిన మెటీరియల్, రూట్ వారీగా వితరణకు అవసరమైన స్థలం, భోజన ఏర్పాట్లు , తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారికి సూచించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు 19/78, 20/78 ను సందర్శించి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పిస్తున్న కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించారు.



**రెండవ విడత ర్యాండా మైజేషన్ ప్రక్రియ పూర్తి:**
వనపర్తి ఐ.డి. ఒ.సి లోని ఎన్. ఐ.సి కేంద్రంలో సాధరణ పరిశీలకులు రుచేష్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్ లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ అపుర్వ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సమక్షంలో రెండవ విడత ర్యాండమై జేశన్ ప్రక్రియ ను పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అపూర్వ చౌహన్, డి.ఎస్పీ వెంకట రమణ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎన్నికల పరిశీలకుల వెంట ఉన్నారు



## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని, అధిక మెజారిటీ కోసం కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డితో కలిసి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులో సత్తయ్య, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంక్షేమంలో దూసుకుపోతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మి ఓటేశారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టబోతున్నారని జోస్యం చెప్పారు. తెలంగాణలో అధిక ఎంపీ సీట్లు గెలిచి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, జీవీ స్వామి గౌడ్, కొల్లూరు నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో బాలల వేసవి శిబిరం

**పటాన్ చెరు,విశాలభారతి** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని హాస్పిటాలిటీ విభాగం 6 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం వేసవి శిబిరాన్ని రూపొందించింది. ఇది గీతమ్ లో ఉద్యోగం చేస్తూ, వేసవి సెలవుల కాలంలో పనిచేసే. తల్లిదండ్రులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నారు. ఇది సెలవులలో బాలలను వినోదభరితంగా ఉంచడానికి రూపొందించిన కార్యక్రమం. ఈ వేసవి శిబిరంలో క్రీడలు, కళలు, చేతిపనులు, సంగీతం, నృత్యం, పుస్తక పఠనం, చలనచిత్ర ప్రదర్శనతో సహా అనేక రకాల ఇండోర్, అవుట్ డోర్ కార్యకలాపాలను నిర్వహించనున్నారు. పాఠశాల మూసివేత సమయంలో ఉద్యోగులు తరు పిల్లలను చూసుకోవడం సవాలుగా ఉంటుందని. గుర్తించిన హాస్పిటాలిటీ విభాగం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ఆసక్తి ఉన్న గీతం ఉద్యోగులు, తను పిల్లల పేర్ల నమోదు, ఇతరత్రా సమాచారం కోసం డైరెక్టర్ ఆఫ్ హాస్పిటాలిటీ, గీతం, హైదరాబాద్ ను సంప్రదించాలని సూచించారు.







# ఉపఎన్నికలు ఇరువురికి రాజకీయ అగ్నిపరీక్ష

- **రాజకీయ జీవితానికి పునాది**

**కంటోన్మెంట్,విశాలభారతి.** ఉపఎన్నికలు ఆ ఇద్దరి తలరాతలు మార్చనున్నాయి. వారి రాజకీయ జీవితాలకు పునాదులు.గెలిస్తే భవిష్యత్తు బంగారు బాటలే? ఓడితే అంధకారమే? తప్పదని నియోజకవర్గం ఓటర్లు చెపుతున్నారు. గెలిచేది ఎవరు? రాజకీయాల్లో నిలిచేది ఎవరో ఈ ఉప ఎన్నికల ఫలితాలు నిర్ణయం చేస్తాయి.

**ఒకరిది రాజకీయ పోరాటం, మరొకరిది వారసత్వ ఆరాటం**

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు రాజకీయ భవిష్యత్తు కోసం పోరాటం సాగుతోంది. ఉప ఎన్నికల్లో గెలిచి రాజకీయ భవిష్యత్తును నిలుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ తహతహలాడుతుంటే, వారసత్వ రాజకీయాలను కొనసాగించాలని బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత దూకుడుగా ముందుకు సాగుతోంది. శ్రీ గణేష్ పలుమార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవి చూసిన విషయము విధితమే కాగా, ఈ ఎన్నికల్లో ఓ కీలక నేత్ర తనకు మద్దతు తెలిపి ఆ పార్టీ నుండి బీఫామ్ రావడానికి కారణమయ్యారు. దీనితో ఈ నియోజకవర్గం నుండి గెలుపు తనదే అన్న ధీమా ఆయనలో కనిపిస్తుంది. కెసిఆర్ దీవెనలు, తండ్రి సాయన్న నియోజకవర్గానికి చేసిన సేవలు తనకు కలిసి వస్తాయని, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తనను గెలుపు ముంగిట నిలబెట్టనుందని నివేదిత ఆశిస్తుంది. ఉప ఎన్నికల్లో ఈ ఇరువురి మధ్యనే తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉంది. భారతీయ జనతా పార్టీ నుండి బరిలోకి దిగిన వంశతులకు పోటీ నామమాత్రం కానుందా ?అని ప్రజలు ఆలోచిస్తున్నారు. ఇక బీజేపీ అభ్యర్థి వంశా తిలక్, వృత్తిరీత్యా వైద్యుడు. గత 40 ఏళ్లుగా వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఆయన ఈ ఎన్నికల్లో రాజకీయ అనుభవాన్ని పరీక్షించుకోనున్నాడు.రాజకీయాల్లో గెలిస్తే ఎమ్మెల్యే,ఓడిన తిరిగి వైద్య వృత్తిలో కొనసాగుతారు.అయన భవిష్యత్తు కోసం ఆరాటం ,పోరాటం ఎం లేదు. కానీ ఈ ఇరువురుకి మాత్రం ఉప ఎన్నికలు అగ్ని పరీక్ష అని చెప్పక తప్పదు.

**ఇరువురిది ఒకే సామాజిక వర్గం**

కాంగ్రెస్ విఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఒకరు స్థానిక మాల సామాజిక వర్గం కాగా మరొకరు తమిళ నాడుక అర్వమాలకు చెందిన వ్యక్తి. బిజెపి నుండి బరిలో దిగిన అభ్యర్థి మాదిగ సామాజిక వర్గం. ఇరువురు మాలలు పోటీ పడితే మాదిగ సామాజిక వర్గం అభ్యర్థి బయటపడేందుకు అవకాశం కనిపిస్తుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపికి పట్టము కట్టిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.ఉప ఎన్నికల్లో మాదిగల కీలకంగా మారాయి, 60 వేల పైచిలుకున్న మాదిగల మనస్సు గెలిచిన వారే ఎంపికయ్యే మొగ్గు ఉంది. ఉప ఎన్నికల బరిలో నిలిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థి మాదిగ సామాజిక వర్గంకు చెందినవారు ఆయనకు కలిసొచ్చే అంశం. కాగా మాదిగల ఓట్లు చీలితే,కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ అభ్యర్థులకు లాభం చేకూరే అవకాశం కనిపిస్తోంది. ఉప ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు ఎవరి ఓడుతారో ప్రజల తీర్పుపై ఆధారపడి ఉంది. అంతవరకు ఎదురుచూడాల్సి ఉంది. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో ఎన్నికల ఫలితాలు నిర్ణయిస్తాయి.



## మరోసారి మోడీ వస్తే రిజర్వేషన్ రద్దు చేయడం ఖాయం

- **టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**

**ఎల్బీనగర్ విశాలభారతి:**మోడీ చెప్పే గ్యారెంటీ అంటే మరోసారి దేశ ప్రజలను మోసం చేయడమేనని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డితో కలిసి మధుయాష్కి గౌడ్ గురువారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు ఎత్తివేయడం జరుగుతుందన్న ఆరోపించారు. పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని రూ. 75 లక్షల నల్లధనం తీసుకొస్తానన్న మాట నీటిమూటలయ్యాయి అన్నారు. 57 లక్షల కోట్లు ఉన్న అప్పును 180 లక్షల కోట్లకు తీసుకెళ్లాడని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనను మెచ్చి ఇతర పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజులనే మెట్రో విస్తరణ, మూసి సుందరీకరణ నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ కలిసి వస్తున్నాయని.. వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మెచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. నాపై కొందరు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, డివిజన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్లో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, దిండి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్, రామ్మోహన్ గౌడ్, విద్యా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ దేశానికి పట్టిన చీడపురుగు

- **ఓటు తో ఇంటికి పంపాలి**
- **సీఎం రేవంత్ రెడ్డి**
- **కూకట్ పల్లి రోడ్డు షోలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి, బండి రమేష్**

**విశాలభారతి,కూకట్ పల్లి**:తెలంగాణకు పట్టిన 10 ఏళ్ల దరిద్రాన్ని ప్రజలు తరిమి కొట్టారని, చెద పురుగులాంటి మోడీని బిజెపి ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఇంటి బాట పట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సూచించారు.కూకట్పల్లి కాంగ్రెస్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి ప్రజల ఓటుతోనే నాడు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యునిగా రేవంత్ రెడ్డి గెలిచారని,అనంతరం సీఎం స్థాయికి చేరారాని తెలిపారు. కూకట్పల్లి ప్రజల గుండెల్లో రేవంత్ రెడ్డి గూడు కట్టుకొని ఉన్నారన్నారు,ఇక్కడ ప్రజలు సీఎంను ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని పేర్కొన్నారు. రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిచిన వెంటనే కూకట్పల్లి నియోజక వర్గానికి రూ.10 కోట్లు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం సంతోష కరమన్నారు.ఎన్నికల అనంతరం ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీఎం తో చర్చిస్తామన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో రమేష్ కూకట్పల్లి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం మహేందర్ రెడ్డి,జీవీఆర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

- **5 గంజాయి ప్యాకెట్లు, 5 సెల్ ఫోన్లు, హుక్కా ప్యాట్ స్వాధీనం**
- **గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్యలు**
- **యస్.పి చందన దీప్తి ఐపీఎస్**
- **వివరాలు వెల్లడించిన డిఎస్పి శివరాం రెడ్డి**

**నార్కట్ పల్లి,విశాలభారతి:**గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి తెలిపారు. నార్కట్పల్లి మండల కేంద్రంలో గంజాయిని విక్రయిస్తున్న 5 గురు వ్యక్తులను నార్కట్పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై డిఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా యస్.పి చందన దీప్తి ఐపిఎస్ ఆదేశాల మేరకు నార్కట్ పల్లి సిఐ కైగూరి నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఐ లు ఎన్.అంతిరెడ్డి, వి.సురేష్, సిబ్బంది నార్కెట్ పల్లి మండలం అక్కెనపల్లి గ్రామ శివారులో ఉదయం అందాజా 6.00 గంటల సమయంలో గంజాయిని పంచుకొని, అవసరం ఉన్న వ్యక్తులకు అమ్మడం కొరకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం మేరకు అక్కినపల్లి గ్రామ శివారులో అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులను పట్టుబడి చేసి వారిని విచారించగా అట్టి ఐదుగురు నిందితులు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని, వారు కూడ గంజాయిని సేవించాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం అందరూ కలిసి ఒక్కొక్కరు 8000/ రూపాయలు కలుపుకొని మొత్తం 40,000 రూపాయలు చేసుకుని వారు అనుకున్న విధంగా సాయికుమార్(ఎ1) మరియు పవన్(ఎ2) లు అందజా 20 రోజుల క్రితం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్లి అక్కడ ఎ 6 కిరణ్, ఎ7 ఆశిష్ ల వద్ద 3 కేజీల గంజాయిని కొనుగోలు చేసుకుని వచ్చి ఎ1 సాయి కుమార్, ఎ2 పవన్, ఎ3 గణేశ్, ఎ 4 జవిద్ వారికి తెలిసిన నార్కెట్ పల్లి మండలంలోని అక్కినపల్లి, అమ్మనబోలు, ఎల్లారెడ్డి గూడెం, కట్టంగూర్ మండలంలో ని పిట్టంపల్లి, పామనగుండ్ల గ్రామ యువకులకి మరియు మహాత్మా గాంధీ యూనివర్సిటి విధ్యార్థులు కొంత మందికి కూడా మొత్తం దాదాపుగా 20 మంది గంజాయి తాగే వారికి చిన్న చిన్న పాకెట్ లల్లో తయారు చేసి అమ్మి వచ్చిన డబ్బులని వారు అయిదుగురు సమానంగా పంచుకొని వాడుకున్నారు. వారు కొంత సేవించి, కొంత అమ్మగా మిగిలిన గంజాయిని సమానంగా పంచుకోవాలని ఉద్దేశంతో గంజాయిని పంచుకుంటుండగా పోలీసులు పట్టుబడి చేసి అయిదుగురు వద్ద నుండి 1250 గ్రాముల గంజాయిని మరియు ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పై నేరస్తులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు.ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంకి చెందిన కిరణ్ ఆశీష్ లు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.గంజాయి విక్రయించడం సేవించడం చట్టరీత్యా నేరమని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసును ఛేదించిన నార్కెట్ పల్లి సిఐ కె నాగరాజు, ఎస్సైలు ఎన్. అంతిరెడ్డి, వి. సురేష్, సిబ్బంది రాము, మధు, గిరిబాబు, తిరుమల్, శివ శంకర్, శ్రీనివాస్, రమేశ్ లను యస్.పి అభినందించారు.



## బిజెపికి సంపూర్ణంగా లొంగిన బిఆర్ఎస్ పార్టీ..

- **తెలంగాణలో ఇథనాల్ కంపెనీలను రద్దు చేయాలి.**
- **విముక్త చిరుతల కచ్చి పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తోల్ తిరుమవళవన్.**

**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్ర ఏర్పడిన నాటినుండి బిజెపి బిఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన అవగాహనతో రాజకీయాలు చేశాయని విముక్త చిరుతల కచ్చి పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తోల్ తిరుమవళవన్ విమర్శించారు. బిజెపికి సంపూర్ణంగా బిఆర్ఎస్ పార్టీ లొంగిపోయిందని, రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న బిజెపి మాటలను కెసిఆర్ పలికారని గుర్తు చేశారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విముక్త చిరుతల కచ్చి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ తోల్ తిరుమవళవన్ హాజరై మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల్లో ముంచిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికైన ప్రభుత్వాలను కూల్చివేస్తున్నారని విమర్శించారు. బిజెపి పార్టీ రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని దక్షిణాది మీద ఆ పార్టీ దండయాత్ర చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ స్వయంపాలన సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం కోసం విముక్తి చిరుతల కచ్చి పార్టీ అభ్యర్థులు తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇథనాల్ కంపెనీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించి కృష్ణగోదావరి నదుల మీద తెలంగాణ ఆంధ్ర ప్రజల హక్కులను పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణలోని భూములను దక్షిణాదియేతరులు కొనకుండా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు మచ్చ దేవేందర్, మంచింటి ఆంజనేయులు, తెలంగాణ శ్యామ్, దానబోయిన రవి, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# 'హరి హర వీర మల్లు' టీజర్ విడుదల

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన కథనాయకులలో పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన నటించిన సినిమా వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో ఉండే సందడే వేరు. పవన్ కళ్యాణ్ చిత్రానికి సంబంధించిన చిన్న వార్త కూడా పండుగ వాతారణాన్ని తలపిస్తుంది. అలాంటి పవన్ కళ్యాణ్ తన కెరీర్‌లో మొదటిసారిగా 'హరి హర వీర మల్లు' అనే పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్ సినిమాలో నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట మరియు మచిలీపట్నం ఓడరేవు వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. వీరమల్లుగా వెండితెరపై పవన్ కళ్యాణ్ సాహసాలను చూడటం కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులు ఫలించాయి. తాజాగా నిర్మాతలు ఓ తీపి కబురు చెప్పారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రానుందని ప్రకటిస్తూ, మొదటి భాగం నుండి టీజర్‌ను విడుదల చేశారు. మొదటి భాగం "హరి హర వీర మల్లు పార్ట్-1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్" పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. "ధర్మం కోసం యుద్ధం" అనేది ఉపశీర్షిక. పేద, అణగారిన వర్గాలకు అండగా నిలబడే వీరుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తుంటే, మొఘల్ చక్రవర్తిగా ప్రముఖ హిందీ నటుడు బాబీ డియోల్ కనిపిస్తున్నారు. ఆహార్యం పరంగా, అభినయం పరంగా ఇద్దరూ ఆయా పాత్రలకు వన్నె తెచ్చారని టీజర్ తోనే అర్థమవుతోంది. టీజర్ లో రోమాలు నిక్కబొడుచుకునేలా చేసే అంశాలు ఎన్నో ఉన్నాయి. చట్టవిరుద్ధంగా నైనా, న్యాయం కోసం పేదల పక్షాన చేస్తున్న ఆ యోధుడి పోరాటం స్ఫూర్తిని కలిగిస్తోంది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఇప్పటికే "కంచె", "గౌతమిపుత్ర శాతకర్ణి", "మణికర్ణిక" వంటి చిరస్మరణీయ విజయవంతమైన చిత్రాలను అందించారు. అణచివేతదారులకు వ్యతిరేకంగా, తమ దేశ స్వాతంత్ర్యం కోసం విరోచితంగా పోరాడిన యోధులను ఆయా చిత్రాలలో చూపించారు. "హరి హర వీర మల్లు" కూడా అలాంటి యోధుడి కథే. అతడు సంపన్నులు, కుటిల పాలకుల నుండి దోచుకొని.. పేద ప్రజలకు న్యాయం చేయడానికి సహాయం చేస్తాడు. అందుకే అతను పేదల పాలిట దేవుడయ్యాడు. టీజర్ విడుదల సందర్భంగా, నిర్మాతలు ఒక కీలక ప్రకటన చేశారు. "ఎనక్కు 20 ఉనక్కు 18", "నీ మనసు నాకు తెలుసు", "ఆక్సిజన్" వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన మరియు "నట్పుక్కాగ", "పడయప్ప" వంటి కల్ట్ బ్లాక్ బస్టర్లకు రచయితగా పనిచేసిన రచయిత-దర్శకుడు జ్యోతి కృష్ణ, 'హరి హర వీర మల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్ ను, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు.

# ఈమె వయసు పెరుగుతుందా? తగ్గుతుందా?

ఇష్టం సినిమాతో 2001 లో తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రియా సరన్. ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టి 23 ఏళ్లు అవుతున్నా కూడా ఇంకా కూడా ఏదో ఒక భాషలో సినిమాలు చేస్తూ సందడి చేస్తూనే ఉంది. ఆ మధ్య తెలుగు లో కూడా వరుసగా సినిమాలు చేసింది. సాధారణంగా హీరోయిన్స్ వయసు పెరుగుతున్న కొద్దీ అందం తగ్గి కొందరు కనిపించకుండా కనుమరుగు అవుతారు. కానీ ముద్దుగుమ్మ శ్రియా సరన్ మాత్రం నాలుగు పదుల వయసు దాటినా కూడా ఇంకా మునుపటి కంటే ఎక్కువ ఉత్సాహంతో అందాల ఆరబోత చేస్తూ సోషల్ మీడియాలో కొత్త వారికి ధీటుగా పోటీగా నిలుస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు శ్రియా సరన్ మంచి ఫిజిక్ ఆమె అందంను మరింతగా పెంచుతుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఫాబ్ లుక్ కవర్ పేజీ ఎక్కిన శ్రియా ని చూస్తే ఆ విషయం నిజమే అనిపించకుండా ఉండదు. నాలుగు పదుల వయసులో ఇంతటి అందం ఎలా సాధ్యం అని అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. సన్నని నడుము అందం చూపిస్తూ క్లీవేజ్ షో తో మతి పోగొడుతున్న శ్రియా సరన్ అందాల ఆరబోత ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు ఫోటోకు తగ్గట్లుగా, కాస్ట్యూమ్స్ కి తగ్గట్లుగా అందంగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడంలో శ్రియా సరన్ ముందు ఉంటుంది. అందుకే ఈ అమ్మడి జోరుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. గత ఏడాది రెండు మూడు సినిమాలతో వచ్చిన శ్రియా ఈ ఏడాది ఒక టీవీ షో తో ప్రేక్షకులకు వినోదాన్ని పంచబోతుంది. మరో వైపు ఈ అమ్మడిని వెతుక్కుంటూ వెబ్ సిరీస్ లు కూడా వస్తున్నాయట. ముందు ముందు మరింత బిజీ అవ్వడం కోసం ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను శ్రియా షేర్ చేస్తుంది అనేది కొందరి అభిప్రాయం.





# 'బాక్' కంటెంట్ ఆడియన్స్ కు విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది : హీరో, డైరెక్టర్ సుందర్ సి



అత్యంత విజయవంతమైన హారర్ కామెడీ సిరీస్ 'అరణ్మనై' నుంచి సుందర్ సి, తమన్నా భాటియా, రాశీ ఖన్నా నటించిన 'అరణ్మనై 4' థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగులో బాక్ అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహించారు. ఖుష్బు సుందర్, ACS అరుణ్ కుమార్‌లు Avni Cinemax P Ltd పతాకంపై నిర్మించారు. ఇప్పటికే విడుదలై ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరో, దర్శకుడు సుందర్ సి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. అరణ్మనై సిరిస్ లో నాలుగో చిత్రమిది. మొదటి మూడు సినిమాలు తెలుగు, తమిళ్ లో చాలా పెద్ద విజయాన్ని సాధించాయి. 'బాక్' విషయానికి వస్తే ఈ కథ కోసం రీసెర్చ్ చేసే క్రమంలో చరిత్రతో ముడిపడిన ఓ ఆశ్చర్యకరమైన సంఘటన గురించి తెలిసింది. అస్సామీ జానపదంలో బాక్ అనే ఘోస్ట్ వుండేదని అక్కడి ప్రజల నమ్మకం. ప్రేక్షకులని థ్రిల్, సర్ ప్రైజ్ చేసే సినిమా ఇది. అరణ్మనై సిరిస్ లో వచ్చిన సినిమాలన్నీ వ్యక్తిగత పగ, ప్రతీకారం కేంద్ర బిందువుగా వుంటాయి. అరణ్మనై 4 ఇందుకు భిన్నంగా వుంటుంది. ఒక ఎక్స్ ట్రనల్ ఎలిమెంట్ కథలో భాగం అవుతుంది. అది చాలా కొత్తగా వుంటుంది. విజువల్స్, మ్యూజిక్, లొకేషన్స్ అన్నీ డిఫరెంట్ గా వుంటాయి. అరణ్మనై సిరిస్ లో వచ్చే అన్ని సినిమాలో స్త్రీ పాత్రలు బలంగా వుంటాయి. గత చిత్రాలలో త్రిష, హన్సిక ప్రధాన పాత్రల్లో కనిపించారు. ఈ సినిమాకి వస్తే అద్భుతమైన పెర్ఫార్మెన్స్ కావాలి. ఎమోషన్స్ ని చక్కగా పలికించాలి. ఈ పాత్రల కోసం తమన్నా, రాశిఖన్నాలు యాప్ట్ ఛాయిస్. ఇందులో కొత్త తమన్నాని చూస్తారు. రాశిఖాన్నా పాత్ర కూడా అదిరిపోతుంది. వారి నటన చూసి చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఈ సినిమా సిజీ ఛాలెంజ్ గా అనిపించింది. ఏడాదిన్నర పాటు సిజీ వర్క్ చేశాం. క్లైమాక్స్ షూటింగ్ చాలా సవాల్ గా అనిపించింది. అది మీరు తెరపైనే చూడాలి. ఇందులో సిజీ వర్క్ విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఈ సినిమాని హిందీలో కూడా విడుదల చేసే సన్నాహాలు చేస్తున్నాం. మూడు వారాల తర్వాత హిందీ విడుదలకు ప్లాన్ చేస్తున్నాం. దర్శకుడన్నప్పుడు బోలెడు భాద్యతలు వుంటాయి. నటుడికి కూడా చాలా బాధ్యతలు. నటుడిగా దర్శకుడిగా కొనసాగడం కష్టమైనపనే. అయితే నాకున్న ఇష్టం, నా టీం సపోర్ట్, ప్రేక్షకుల ఆదరణతో రెండిని చేస్తున్నా. కానీ మొదట పాషన్ మాత్రం దర్శకత్వమే.

# 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఉత్తమ నటి అవార్డు అందుకున్న కామాక్షి భాస్కర్ల

ప్రతిష్టాత్మకంగా న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో ఉత్తమ నటి అవార్డును సొంతం చేసుకోవటంపై హీరోయిన్ డా.కామాక్షి భాస్కర్ల సంతోషంగా ఉన్నారు. గత ఏడాది విడుదలై ఘన విజయం సాధించిన 'మా ఊరి పొలిమేర 2'లో లక్ష్మీ అనే పాత్రలో ఆమె చూపించిన ఇన్‌టెన్స్ నటనకుగానూ ఆమెకు ఈ గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా కామాక్షి భాస్కర్ల ఇంతటి విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు, అవకాశం ఇచ్చిన చిత్ర యూనిట్‌కు ధన్యవాదాలను తెలియజేశారు. అలాగే అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన ఈ సినిమా ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఎంపిక కావటం విశేషం. ''మా ఊరి పొలిమేర 2' సినిమాలో నటనకుగానూ నాకు ఉత్తమ నటిగా అవార్డు రావటం నాకు థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన జ్యూరీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ అవార్డు నటిగా నా బాధ్యతను మరింతగా పెంచింది. ఈ సందర్భంగా సమహార థియేటర్ లో నాకు నటనను నేర్పించిన నా గురువు గారు రత్న శేఖర్‌గారికి, నీజర్ కబిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నాపై ఇంత ప్రేమాభిమానాలు చూపించిన ప్రేక్షకులకు థాంక్స్. నాకు సపోర్ట్ చేసి, ఈ అవార్డు రావటానికి కారణమైన ప్రతీ ఒక్కరికీ దీన్ని అంకితమిస్తున్నాను'' అని పేర్కొన్నారు కామాక్షి భాస్కర్ల. '''మా ఊరి పొలిమేర 2' చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను సాధించటమే కాకుండా ప్రేక్షకుల, విమర్శకుల నుంచి ప్రశంసలను అందుకుంది. అందుకనే ఈ ప్రతిష్టాత్మక అవార్డు నా మనసులోప్రత్యేకంగా నిలిచిపోతుంది'' అని పేర్కొంది కామాక్షి భాస్కర్ల.

# ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాల్సిన సినిమా



కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తున్నారు. స్టార్ రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరో అడివి శేష్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ స్టేజ్ లో, ఇన్ని సంవత్సరాలు పరిశ్రమలో ఉన్నానంటే కారణం మా నాన్నగారు. ఆయన వున్నన్ని రోజులు నాతో సినిమాలు చేసి, హిట్లు ఇచ్చి, నన్ను సక్సెస్ ఫుల్ యాక్టర్ ని చేశారు. ఆయన లేనప్పుడు కూడా ఆయన టైటిల్ ఇచ్చి ఈ సినిమాతో బ్లెస్ చేస్తున్నారు. ఇది బరువుగా, భాద్యతగా ఫీలౌతున్నాను. తప్పకుండా ఆ మంచి పేరుని కాపాడతానని మాటిస్తున్నాను. ఈ వేడుకు వచ్చిన శేష్ గారికి, రవిగారికి, విజయ్ కనకమేడల, విజయ్ బిన్నీ, దేవాకట్టా గారికి పేరుపేరునా ధన్యవాదాలు. దర్శకుడిగా మల్లి అంకంకు ఇది మొదటి సినిమా. చాలా కాలంగా దర్శకుడు కావాలనే కలగని, ఎంతో హార్డ్ వర్క్ చేసి ఈ సినిమా చేశారు. చాలా మంది కొత్త దర్శకులతో పని చేశాను. దాదాపు 32 మంది కొత్త దర్శకులని పరిచయం చేశాను. 31 మంది రిలీజ్ కి ముందు టెన్షన్ పడ్డారు. ఒక్క మల్లి గారు మాత్రం చాలా కూల్ గా నవ్వుతూ వున్నారు( నవ్వుతూ). అసలు టెన్షన్ అనే మాటే ఆయన డిక్షనరీలో లేదు. నిజంగా అది గ్రేట్ గిఫ్ట్. ఈ సినిమాతో పరిశ్రమకి రాజీవ్ గారు లాంటి మంచి నిర్మాత పరిచయం అవుతున్నారు. ఇలాంటి నిర్మాతలు పరిశ్రమకు చాలా అవసరం. ఈ సినిమా పెద్ద విజయం సాధించి, ఆయన మరో పది చిత్రాలు నిర్మించి, మరో పదిమందికి పని ఇవ్వాలని కోరుకుంటున్నాను. గోపిసుందర్ గారు నాలుగు బ్యూటీఫుల్ సాంగ్స్ ఇచ్చారు. అబ్బూరి రవి గారు, చోటా ప్రసాద్ గారు దాదాపు ఐదారు సినిమాల నుంచి ఒక ఫ్యామిలీలా వర్క్ చేస్తున్నాం. ఈ సినిమాలో సాంగ్స్ చేసిన భాను మాస్టర్, రాజుసుందరం మాస్టర్, విజయ్ బిన్నీ మాస్టర్, రఘు మాస్టర్ అందరికీ థాంక్స్. భాస్కర భట్ల, రామజోగయ్యశాస్త్రీ గారికి ధన్యవాదాలు. ఫారియా వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. తనలో పెక్యులర్ కామెడీ టైమింగ్ వుంది. అది చాలా తక్కువ మందిలో వుంటుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించి మా జోడి మరో రెండు మూడు సినిమాలకు కొనసాగాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా ఆర్గానిక్ కామెడీ. ఇందులో పెళ్లిపేరుతో జరుగుతున్న మోసాలని అందరికీ తెలియజేయాలనే మంచి ఉద్దేశంతో ఈ సినిమా చేయడం జరిగింది. మే3న థియేటర్స్ రండి అందరూ సరదాగా నవ్వుకోండి. అందరికీ ధన్యవాదాలు' తెలిపారు.



# ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ 'కౌసల్య తనయ రాఘవ'

ఫీల్ గుడ్, వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి ఓ మంచి గ్రామీణ ప్రేమ కథా చిత్రంగా రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి హీరో హీరోయిన్ల గా నటించిన 'కౌసల్య తనయ రాఘవ' అనే మూవీ రాబోతోంది. ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై కుటుంబమంతా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది . ఒక మనిషికి మనిషి ఇచ్చే విలువలు మీద, ఒక మనసుకి ఇంకొక మనసు మీద ఉండే నిజమైన ప్రేమ మీద 1980 వ సంవత్సరం నేపథ్యంలో జరిగే ఓ అందమైన కుటుంబ ప్రేమ కథే ఈ 'కౌసల్య తనయ రాఘవ'. అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పాటలను మ్యాంగో మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్‌లో రిలీజ్ చేయగా మంచి స్పందన వచ్చింది. ఈ కౌసల్య తనయ రాఘవ షూటింగ్ అంతా పాలకొండ పరిసర ప్రాంతాల్లో పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చివరి దశలో ఉంది. మరి కొన్ని రోజుల్లో ఈ సినిమాకి సంబంధించి రిలీజ్ డేట్‌ని మేకర్లు ప్రకటించనున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.